

## కేటీఆర్ నాతో పెట్టుకుంటే నాశనమైపోతావ్

8

- మీడియా సమావేశంలో ఫైర్ అయిన మంత్రి సీతక్క




ప్రజాజ్యోతి

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

వరంగల్

బుధవారం 09-07-2025 పేజీలు : 11


# రోడ్డు ప్రమాదాలకు చెక్



వరంగల్: జూలై 8 : రోడ్డు ప్రమాదాలకు చెక్ పెట్టేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది. ఎక్కువగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్‌గా నమోదు చేసి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కార్యాచరణ రూపొందించారు. ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన చర్యలతో పాటు ప్రమాదాల నివారణకు పౌరుల బాధ్యతలపై అధ్యయనం చేసి ప్లాన్ సిద్ధం చేశారు. రోడ్డు భద్రతా కమిటీకి కలెక్టర్ చైర్మన్‌గా వ్యవహరించనుండగా, ఇక నుంచి ప్రతీ నెల సమీక్షలు నిర్వహించనున్నారు. ఎస్పీతో పాటు హైవే అథారిటీ ఆఫీసర్లు, ఆర్అండ్‌బీ, ట్రాన్స్‌పోర్టు, ఎన్‌పీడీసీఎల్, మెడికల్ అండ్ హెల్త్, ఫారెస్టు, అగ్రికల్చర్, మున్సిపల్ అధికారులు కమిటీలో భాగస్వామ్యులుగా ఉంటారు. ప్రమాదాల నివారణకు ఆయా శాఖల పరిధిలో విధులు నిర్వహించనున్నారు. జిల్లా మీదుగా 65వ నంబరు నేషనల్ హైవేతో పాటు పలు ప్రాంతాలను లింక్ చేసే రాష్ట్ర రోడ్లు ఉన్నాయి. గత జనవరి నుంచి జూన్ వరకు జిల్లాలో 251 రోడ్డు ప్రమాదాలు జరగ్గా 80 మంది ప్రాణాలు కోల్పోయారు. 246 మందికి గాయాలు కాగా ఇందులో వందకు మించి బాధితులు కోలుకోలేక ఇప్పటికీ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. 2024 సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా 451 రోడ్డు ప్రమాదాలు జరగ్గా 426 మంది గాయపడ్డారు. 176 మంది మృతి చెందారు.



## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని దంపతులు

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూలై 08,(ప్రజా జ్యోతి):** హనుమకొండలోని భద్రకాళి అమ్మవారి ఆలయంలో శాకాంబరి ఉత్సవాల సందర్భంగా మంగళవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆయన సతీమణి నాయిని నీలిమ అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఎమ్మెల్యే దంపతులు అమ్మవారి ఆశీర్వాదాన్ని పొందారు. ఆలయ అభివృద్ధి పనుల పురోగతిని కు డా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. మాడ వీధులు, ఆలయ పరిసర అభివృద్ధిపై అధికారులతో చర్చించారు. ఆషాఢ శుద్ధ పూర్ణిమ సందర్భంగా శాకంబరీ ఉత్సవాల్లో చివరి రోజు అయిన శాఖంభరీ అలంకరణకు కూరగాయలతో వరంగల్ మరియు ఇతర ప్రాంతాల నుంచి వస్తున్న భక్తులకు సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ శేషు భారతి, ప్రధాన అర్చకులు శేషు తదితరులు పాల్గొన్నారు.



# మేడపల్లి(రాంపూర్)లో 108 కలశాలతో శ్రీ శ్రీ రాజరాజేశ్వరస్వామికి అభిషేకం

**-భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామీ వారి ఆశీస్సులు పొందగలరు**

**-శివ శక్తిపీఠం చారిటబుల్ చైర్మన్ సాంబరాజు గురూజీ**





**వరంగల్,జూలై08(ప్రజాజ్యోతి):** నల్లబెల్లి మండలంలోని మేడపల్లి రాంపూర్ గ్రామంలో శ్రీ శ్రీ రాజరాజేశ్వర స్వామికి 108కలశాలతోఅభిషేక నిర్వహించనున్నట్లు శివ శక్తిపీఠం చారిటబుల్ చైర్మన్ సాంబరాజు గురూజీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం రోజున 11 గంటల 25 నిమిషాలకు సింహ లగ్న పుష్కరాంశ శుభ ముహూర్తమున ఈ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.

**కార్యక్రమాల వివరాలు:**

గురు పౌర్ణమి రోజున ఉదయము 5:00 నుంచి 6 గంటల వరకు సుప్రభాత సేవ,6 గంటల నుండి 8 గంటల వరకు పరివార దేవతలకు అభిషేకాలు పూజలు(గణపతి నాగేంద్ర స్వామి అభయాంజనేయ స్వామి నవగ్రహ దేవతలకు పూజలు),8:00 నుండి 10:30 గంగోత్సవం,పుష్కరిణి రంగయ్య చెరువు,108 కలశములతో జలమును తీసుకొచ్చి స్వామివారికి అభిషేకం చేయబడును,12:30 నుండి1:30 వరకు గురు పూజ గురు పారాయణం,2:00 మహా అన్న ప్రసాద వితరణ,కావున భక్తులు,ప్రజలు,పసుపు కుంకుమ మంగళహారతులతో వచ్చి స్వామివారి దీవెనలు పొందగలరని సాంబరాజు గురూజీ తెలిపారు.

# ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

**- విద్యాహక్కు చట్టాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలి - జీఎస్పీ ములుగు జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్**

**వెంకటాపురం జులై 08 (ప్రజాజ్యోతి) :** ఏజెన్సీ ప్రాంతంలో ప్రైవేటు పాఠశాలల్లో విద్యాసంస్థలు ఫీజుల నియంత్రణ చట్టాన్ని ఉల్లంఘించి విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని గోండ్వానా సంక్షేమ పరిషత్ సంఘం జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్ ఆరోపించారు.మంగళవారం వెంకటాపురం మండల కేంద్రంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ..ములుగు జిల్లా వ్యాప్తంగా ఏజెన్సీ మండలాల్లో ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టి,అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలల్లో కనీసం క్రీడ ప్రాంగణాలు కూడా లేకుండా విద్య సంస్థలు నడుపుతున్నారని ఎద్దేవా చేశారు.ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యా ప్రమాణాలు పాటించకుండా సంపాదనే లక్ష్యంగా విద్యా వ్యాపారానికి పాల్పడుతూ,పేద వర్గాల వద్ద అధిక మొత్తంలో డొనేషన్ల పేరుతో ఫీజులను గుంజుతూ పేదల రక్తాన్ని జలగల్లా పీల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ నిబంధనలు పాటించని ఏ ఒక్క ప్రైవేట్ విద్యాసంస్థపై అధికారులు చర్యలు తీసుకునే సాహసం చేయలేకపోతున్నారని,దీని అంతర్యం ఏమిటో విద్యాశాఖ అధికారులకే తెలియాలని అన్నారు.తరగతి గదులో ప్రతి విద్యార్థికి,విద్యార్థికి మధ్య కనీసం మిటర్ దూరం పెట్టకుండా ఇరుకు గదుల్లో పాఠాలు నిర్వహించడం అధికారులు గమనించాలన్నారు.అర్హతలు లేని ఉపాధ్యాయులను తక్కువ జీతభత్యాలకు నియమించుకొని విద్యార్థుల తల్లితండ్రుల దగ్గర వేల రూపాయలు డిమాండ్ చేస్తున్నా విద్యాశాఖ అధికారులు



నిమ్మకు నీరెత్తినట్లు వ్యవరిస్తున్నారని మండిపడ్డారు.ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నియమ,నిబంధనలను ఉల్లంఘిస్తు అనుమతులు లేని కార్పొరేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్లా అనేక బ్రాంచీల పేరిట పుట్టుకొస్తున్నాయని అన్నారు.స్కూల్ యూనిఫార్మ్,బుక్స్ పాఠశాలలోనే అమ్ముతూ మరో విధంగా దోపిడి చేస్తున్నారని మండిపడ్డారు.విద్యశాఖ అధికారుల నిర్లక్ష్యం వైఖరి మూలంగా ప్రభుత్వ బడులు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు మేల్కొని విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు.త్వరలో ఈ అంశం పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ యువత కణితి సురేష్ ,పూనెం గోపాల్,కోరం నాగరాజు,యాలం నరేంద్ర,సోడి శివ కుమార్,మొడెం లక్ష్మణ్,కోడిపే శ్రీను,గట్టుపల్లి గౌతమ్,చిక్కుడు విషన్ పాల్గొన్నారు.

# ఆదివాసులు సాగుచేస్తున్న ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వాలి

**వెంకటాపురం జులై 08 (ప్రజాజ్యోతి) :** ఆదివాసీలు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూములకు అసైన్మెంట్ పట్టాలు ఇవ్వాలని తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూనెం రామచంద్రరావు ఆధ్వర్యంలో మంగళవారం వెంకటాపురం తాహశీల్దార్ వేణుగోపాల్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..ఏజెన్సీ ప్రాంతంలో గత 30 సంవత్సరాలుగా ఆదివాసీల సాగులో ఉన్న ప్రభుత్వ భూములకు అసైన్మెంట్ కమిటీ వేసి ఆదివాసులకు పట్టాలు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం వలన ఆదివాసీలు అన్యాయానికి గురవుతున్నారని,ప్రభుత్వం నుండి పొందవలసిన సంక్షేమ పథకాలను పొందలేకపోతున్నారని అన్నారు.షెడ్యూల్



ప్రాంతంలో గిరిజనేతరులు అక్రమంగా క్రయ,విక్రయాలు జరిపిన భూములకు పట్టాలను మంజూరు చేస్తున్నారని ఆరోపించారు. ఆదివాసీల సాగు భూమి సమస్యలపై ఆదివాసి ఎమ్మెల్యేలు, మంత్రులు అసెంబ్లీలో చర్చించి వెంటనే అసైన్మెంట్ కమిటీ జీవోను జారీ చేసి ఆదివాసుల సాగులో ఉన్న ప్రభుత్వ భూములకు అసైన్మెంట్ పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో టీబీఏఎస్ మండల అధ్యక్షులు తాటి లక్ష్మణ్,మండల ప్రధాన కార్యదర్శి కోరం ప్రసాద్,సోడి మోహన్ రావు,సోడి హరిబాబు,బాడిస సమ్మక్క,మొరం సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు

**మరిపెడ,జూలై08(ప్రజాజ్యోతి):** శ్రీ దుర్గా మండల సమైక్య మరిపెడలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. ఈ సంబరాలలో విజయ ఎంపీడీవో



హాజరైనారు,ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా గత సంవత్సరములో సాధించిన విజయాలు ఈ సంవత్సరము సాధించవలసిన విషయాలు గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది,అదేవిధంగా మహిళా శక్తి లో భాగంగా సంఘములో లేని వారిని గుర్తించి సంఘాలు ఏర్పాటు చేయడం,వికలాంగులను గుర్తించి వికలాంగుల సంఘాలు ఏర్పాటు చేయడం, వృద్ధులను గుర్తించి వృద్ధుల సంఘాలు ఏర్పాటు చేయడం,కిషోర్ బాలికలను గుర్తించి బాలికల సంఘాలు ఏర్పాటు చేయడం,ఈ అంశాలన్నీ ఈ సంబరాల్లో చర్చించుకోవడం జరిగింది. అదేవిధంగా వడ్డీ లేని రుణాలు గురించి చర్చించుకోవడం జరిగింది.మదర్ యూనిట్,ధాన్యం కొనుగోలు,పిండి గిర్ని, ఇటుకుల తయారీ,యూనిఫామ్ స్టిచ్చింగ్,గుప్పెడు బియ్యం,కిరాణం , పసుపు -మిర్చి పౌడర్ తయారీ లలో గత సంవత్సరములో సాధించిన విజయాలను గుర్తించి ఆ సభ్యులకు ఎంపీడీవో చేతులు మీదుగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల సమైక్య ఓబి సభ్యులు,నేను,సీసీలు,గ్రామ సంఘం అధ్యక్షురాలు,వివోఏలు,మండల సమైక్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

**గార్ల,జూలై 8(ప్రజా జ్యోతి)::** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకల మహబూబాబాద్ జిల్లా గార్ల మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో మండల కేంద్రం లో ఉన్న వైఎస్ఆర్



విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గార్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనియాకుల రామారావు మాట్లాడుతూ అపరభగీరతుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజలు గుండెల్లో శాశ్వతం గా నిలిచిపోయాయని అన్నారు. పేద ప్రజల కోసం వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి నిరంతరం పరితపించేవారని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పరితపించి పేద ప్రజలకు సుపరిపాలన అందించిన మహానేత వైఎస్ఆర్ అని కొని యాడారు.ప్రతి పేదవాడి గుండెల్లో రాజశేఖర్ రెడ్డి ఉన్నారని రాష్ట్రం లో మైనారిటీ లకు 4% రిజర్వేషన్ తెచ్చింది రాజశేఖర్ రెడ్డి అని ,అపదలో ఫోన్ చేస్తే 108 ప్రతి గ్రామం లో పేదల చెంతన ప్రత్యేక్షం అవుతున్నయంటే వైయస్సార్ చలువే అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ సుందర్, పళ్ళ నరసయ్య,షేక్ యాకూబ్ పాషా, కాముని శ్రీనివాస్,మాన్ సింగ్,కట్ట శ్రీను, పాషా, పాలేరు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు .

## బంగారు పతకం సాధించిన బోయిని ప్రతిభ

**టేకుమట్ల జులై 08 ప్రజాజ్యోతి న్యూస్ :**మండలంలోని వెలిశాల గ్రామంలో బోయిని శోభ,రమేష్ దంపతుల ప్రథమ పుత్రిక బోయిని ప్రతిభ 2021 ఎంఎస్సీ బాటనీ విభాగంలో బంగారు పతకం సాధించి తన సత్తా చాటారు.ఈమె




స్త్రీ విద్యార్థులందరికీ ఆదర్శంగా నిలిచారు. ఇప్పటివరకు బంగారు పతకం సాధించిన వారిలో టేకుమట్ల మండలం నుండి మొట్ట మొదటి సారిగా నిలిచారు.సోమవారంకాకతీయ యూనివర్సిటీ ఆడిటోరియంలో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. మహిళలు అందరూ విద్యావంతులై తమ సత్తా చాటుకోవాలని భవిష్యత్తుకు విద్య ఎంతో బాసటగా నేలుస్తుందని తెలిపారు తన కూతురు సాధించిన విజయానికి తల్లిదండ్రులు,ఆమె భర్త కంటాత్మకూరు శ్రీధర్(బ్యాంకు అధికారి)గ్రామస్తులు మండల ప్రజలు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు.

# మహదేవపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా మీర్జా ముబిన్

### ఉపాధ్యక్షులుగా వీరగంటి రాజమౌళి, జాగిరి అశోక్





**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూలై 8 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ప్రెస్ క్లబ్ ఆవరణలో వ్యవస్థాపక అధ్యక్షుడు బన్సోడ రామారావు ఆధ్వర్యంలో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా మీర్జా ముబిన్ అహ్మద్ బెగ్, ఉపాధ్యక్షులుగా జాగరి అశోక్, వీర గంటి రాజమౌళి, ప్రధాన కార్యదర్శిగా అడప రమేష్, కార్యదర్శిగా సుభాష్ చంద్రబోస్, కోశాధికారిగా మజీద్, కార్యవర్గ సభ్యులు చిటికేసి శ్రీనివాస్, దేవేందర్, సాకేత్, శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మీర్జా ముబిన్ అహ్మద్ బెగ్ మాట్లాడుతూ కార్యవర్గ సభ్యులు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రుల సహకారంతో ప్రెస్ క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో తనకు బాధ్యతలు అప్పగించిన పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు శశాంక్, కేదారి ప్రవీణ్ కుమార్, పరమ రాజ్యుల శివకుమార్, రాజబాబు, సంతోష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో సీత్లా పండుగ!

### ప్రకృతిని ఆరాధిస్తూ తమ పాడి పంటలు బాగుండాలి అంటూ వేడుకుంటూ భక్తి శ్రద్ధలతో సీత్లా పండుగ వేడుకలు

### -దేశమంతా ఒకే రోజు వేడుకలు - బంజారాల సంస్కృతి,సంప్రదాయాలను మరచిపోవద్దు - మాలోత్ శివనాయక్



**గార్ల, జూలై 8(ప్రజా జ్యోతి):** : గార్ల మండలం సీతంపేట పరిధి లో సీతంపేట గ్రామపంచాయతీ పరిధిలోని మంగిత్యా నాయక్ తండా లో గార్ల మండల పరిధి లో ఉన్న అన్ని గ్రామాలలో , తండాలో ఘనంగా నిర్వహించారు. ప్రకృతిని ఆరాధిస్తూ తమ పాడి పంటలు బాగుండాలి అంటూ ప్రకృతిలో ఉన్న ఏడుగురు దేవతలు హింగ్లాజ్,సీత్లా,మేరమ్మ,తులజ,ద్వళంగర్,మంత్రల్, దేవతలతో పాటు ఈ దేవతల తమ్ముడు అయిన లూక్డియా దేవుని ప్రతిష్ఠిస్తారు. ఆషాడ మాసంలో మంగళవారం రోజున సీత్ల పండుగను ఘనంగా జరుపుకున్నారు. వర్షాకాలంలో పశువులు వ్యాధుల బారిన పడి మృత్యువాత పడుతుంటాయి. అలా విలువైన పశుసంపద అంతరించిపోకుండా ఉండేందుకు గిరిజనుల ఈ పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. గిరిజనుల ఆరాధ్య గురువు సేవాలాల్ మహారాజ్ హయాంలో సాధీ భవాని ఏడుగురు మాతలు పేరిట తండా చివరలో అడవికి సమీపంలో అమ్మవార్లను నెలకొల్పి కొలవడం ప్రారంభించారు. గ్రామ దేవతలైన పోచమ్మ, మైసమ్మ తదితరులకు పూజలు చేస్తున్నట్లే, గిరిజనులు ఏడుగురు అమ్మవార్లను పూజిస్తుంటారు. ఏడుగురు అక్కాచెల్లెల్లు. ఏడుగురు అమ్మవార్లలో చిన్నదైన సీత్ల దేవి పేరిట సీత్ల పండుగను జరుపుకొంటారు.ఆషాఢ మాసంలో అమ్మవారికి ప్రీతిపాత్రమైన మంగళవారం రోజున అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకుంటే తమ పశు సంపదకు ఎలాంటి హాని జరగదని గిరిజనుల నమ్మకం. అందుకే, ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తారు. ప్రత్యేక నైవేద్యాలు, పూజలు సీత్ల పండుగ కొరకు తండా చివరలో ఏర్పాటు చేసిన అమ్మ వార్ల గద్దెలను జాజుతో పాటు ప్రకృతి లో లభించే రకరకాల పుష్పాలు, ఆకులతో అందంగా అలంకరిస్తారు. పెళ్లి కాని యువతులు తండాలోని తమ ఇళ్ల నుంచి ప్రత్యేకంగా తయారు చేసి తీసుకొచ్చిన గుడాలు,(గుగ్గిలాలు)బెల్లంతో చేసిన అన్నం తో పాటు ధూపా దీపాలు లను నైవేద్యాలతో పాటు ఉల్లిగడ్డలు, ఇతర పూజా సామాగ్రిని అమ్మవార్లకు నైవేద్యంగా సమర్పిస్తారు. మేతకు వెళ్లిన ఆవులు సాయంత్రం ఇంటికి వచ్చే వరకు పూజారులు ఉపవాసంతో ఉంటారు. ఆవులు తిరిగి వచ్చిన అనంతరం పూజలు ప్రారంభిస్తారు.పూజల అనంతరం గిరిజనులు అమ్మవార్లకు మేకలను, కోళ్లను బలి ఇచ్చి మొక్కులు తీర్చుకుంటారు.బలి ఇచ్చేటప్పుడు వచ్చే రక్తం, పేగులు, ఉడకబెట్టిన గుడాలు కలిపి ప్రత్యేక పదార్థం చేస్తారు. పూజల అనంతరం ఈ పదార్థాన్ని దేవతల గద్దెల సమీపంలో నిలిపి ఉంచి దేవతల తమ్ముడు అయిన లూక్డియా దేవుని ఏడుగురు దేవతలకు ఎదురుగా ప్రతిష్ఠించి ఈ దేవతల దగ్గర నుండి లూక్డియా దేవునికి బలిచ్చిన జంతువు పేగును కట్టి ఆ పేగు పై నుంచి పశువులను దాటవేస్తారు అలా పండుగను దాటుడు పండుగగా గుర్తించారు అక్కడ చేసిన నైవేద్యాలను పశువులపై చల్లుతారు.ఇలా చేయడం వల్ల అమ్మవార్ల చూపు వాటిపై పడి, అవి బాగుంటాయని చెబుతారు. ఆషాఢ మాసంలో ఒక్కో మంగళవారం, ఒక్కో తండాలో సీత్ల పండుగ చేసుకోవడం ఆనవాయితీగా వస్తోంది. సీత్లా పండుగ తర్వాత మరుసటి రోజు నుండి తీజ్ పండుగను నిర్వహిస్తారు.సీతంపేట గ్రామపంచాయతీ పరిధిలోని మంగిత్యా నాయక్ తండ లో దాటుడి పండగ (సీత్లా) కు హాజరైన తండా ప్రజలు గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ మాళోత్ బిక్షం, హనుమంతు, వీర్య, శివ టీచర్, నాగేశ్వరరావు, మంగీలాల్, దరియా, భీమా కృష్ణ, ఉమా, నాగయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**బంజారాల సంస్కృతి సంప్రదాయాలను మర్చిపోవద్దు: మాలోత్ శివ నాయక్**

ప్రపంచం మొత్తంలో నివసిస్తున్న బంజారాల సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా ప్రకృతి సంపద యొక్క పరీరక్షకు లుగా జరుపుకునే పండుగ సీత్లా భవాని. ఈ పండుగ బంజారాల ఔన్నత్యాన్ని చాటుతుంది. దీనిని ఆషాఢ మాసంలో ఒక మంగళవారం జరుపుతారు. ఇది ప్రతి సంవత్సర మంగళవారం నాడే జరపడం ఆనవాయితీ. ఇది లంబాడీల పండుగలలో మొదటిది అని తెలిపారు.బంజారాగిరిజనుల దైవమైన సేవాలాల్ మహారాజ్ అడుగుజాడల్లో ప్రతి బంజారా పౌరుడు నడవాలని వారు చూపిన మార్గంలో ప్రయాణించాలిఅని. ఈ సీత్ల పండుగను ప్రతి గ్రామంలో ప్రతితండాలో అంగరంగ వైభవంగా జరుపుకొని తీజ్ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కోరారు.



## తండాల్లో ఘనంగా సీత్లా పండుగ వేడుకలు



**తొర్రూరు, జూలై 8 ( ప్రజా జ్యోతి ):** ప్రతీ ఏడాది ఆనవాయితీగా, సాంప్రదాయ బద్ధంగా ఆషాడమాసంలో జరుపుకునే సీత్లా పండుగను మంగళవారం మండలంలోని పలు తండాల్లో గిరిజనులు ఘనంగా నిర్వహించారు.దేవతలు కరుణించాలని,విరివిగా వర్షాలు కురవాలని, పాడి పంటలతో గ్రామాలు చల్లగా ఉండాలని కుల దేవతలను వేడుకుంటూ గిరిజనులు సీత్ల పండుగను ఘనంగా జరుపుకున్నారు.మండల పరిధిలోని పెద్ద మంగ్యా తండా, కొమ్మనపల్లి తండా, బోజ్యా తండా, అమర్ సింగ్ తండా, సోమవరపు కుంట తండా, ఈదులకుంట తండా, హచ్చు తండా, జీకే తండా, గుడి బండ తండా, దుబ్బ తండా, టీక్యా తండా, ఈదులకుంట తండాల్లో ఘనంగా సీత్లా పండుగ వేడుకలు జరుపుకున్నారు.మహిళలు ప్రత్యేక పూజలు, వంటకాలు తయారు చేసి డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా తండా పొలిమేరలో ఉన్న మేరమా యాడి,సీత్లా ,తుల్జా, ద్వాల్ అంగాల్, అంబా భవాని దేవతలకు నైవేద్యం సమర్పించారు.మహిళలు బియ్యం ,బెల్లంతో తయారు చేసిన పాయసం,జొన్న గుగ్గిళ్ళు వండి బోనాలతో నృత్యాలు చేస్తూ, పాటలు పాడుతూ ప్రదర్శనగా వెళ్లి సమర్పించారు.పోతురాజు దేవుడి వద్ద మేకలు, కోళ్లను బలి ఇచ్చి తమ మొక్కులు తీర్చుకున్నారు. వంటకాలను పశు వులపై చల్లి ఎటువంటి సమస్యలు రాకుండా చూడాలని, స్థానికులు అనారోగ్య బారిన పడకుండా కాపాడమని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆయా తండాల నాయకులు మాలోత్ సునీత రాజేందర్,మాలోత్ కాలు నాయక్,జాటోత్ రాం లాల్ నాయక్,పాడియా రమేష్,హవావత్ సురేష్,మేగ్యా నాయక్, స్వామి నాయక్, బానోత్ సాగర్,జాటోత్ రమేష్,సోమ్లా నాయక్,జాటోత్ సురేష్,సాయి కృష్ణ, లకావత్ యాకూబ్,జాటోత్ మొగిలి నాయక్, బానోత్ వీరన్న, మాలోత్ శీను తదితరులు పాల్గొన్నారు.

## బూత్ లెవెల్ అధికారులు ఓటరు నమోదు శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలి

### -తాసిల్దార్ శ్రీనివాస్



**రాయపర్తి జూలై 8 ప్రజా జ్యోతి:** మండలంలోని గ్రామాలలో పనిచేస్తున్న బూత్ లెవెల్ అధికారులు గ్రామాల్లో ఓటర్ నమోదు శాతాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారంరాయపర్తి తహసీల్దార్ శ్రీనివాస్ అధ్యక్షతన మంగళవారం ఉదయం నుండి సాయంత్రం వరకు బి ఎల్ ఓ లకు శిక్షణ కార్యక్రమము రాయపర్తి మండల పరిధిలోనీ జిల్లా పరిషత్ హై స్కూల్ నందు (బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ కార్యాచరణ ప్రణాళిక) కార్యక్రమము ఏసి లెవెల్ మాస్టర్ ట్రైనర్ యస్. శేషగిరి రావు ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణలో ఆర్ ఐ లు చంద్రమోహన్ సంధ్యారాణి సూపర్ వైజర్స్ , కారో బార్ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు అంగన్వాడీ టీచర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.. శిక్షణ అనంతరం అందరూ బిఎల్ఓ లకు ఆన్ లైన్ ద్వారా పరీక్ష నిర్వహించడం జరిగింది.

# సపావట్ తండాలో భక్తి శ్రద్ధలతో "సీత్ల పండుగ"

**-సీత్ల పండుగను ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలి**

**-సపావట్ మహేందర్ నాయక్ బంజార**



**సంగెం,జూలై08(ప్రజాజ్యోతి):** మండలంలోని సపావట్ తండాలో సీత్లా పండుగను గిరిజనులు మంగళవారం ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.సిత్ల పండుగ వేడుకల్లో భాగంగా గిరిజనులు గ్రామదేవలతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో గిరిజన సోదరులు మాట్లాడుతూ..ప్రతి సంవత్సరం వర్షాకాలం ప్రారంభం కాగానే సీత్ల(బోనాల) పండుగను నిర్వహిస్తామని తెలిపారు.పంటలు బాగా పండాలని,జీవాలు వ్యాధుల బారిన పడకుండా ఉండాలని అమ్మవార్లకు ప్రత్యేకంగా తయారు చేసిన నైవేద్యాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు.అదేవిధంగా సపావట్ మహేందర్ నాయక్ బంజార మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వాన్ని సీత్ల పండుగను ప్రభుత్వ సెలవు దినంగా ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పూజారి సభావత్ వెంకన్న నాయక్,మహేందర్ నాయక్,బంజారా శ్రావణ్ నాయక్,రమేష్ నాయక్,రాజు నాయక్,కిషన్ నాయక్,లక్ష్మణ్ నాయక్,హనుమాన్ నాయక్,రీజన్‌నాయక్,కీమానాయక్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమపాలనకు చెరగని సంతకం వైయస్సార్

**తొర్రూరు, జూలై 8 ( ప్రజా జ్యోతి ):**సంక్షేమ పాలనకు చెరగని సంతకం వైయస్సార్ అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ లు అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్సార్ 33 ఏళ్లకే పిసిసి అధ్యక్షుడిగా పనిచేశాడని, ఆరు సార్లు ఎమ్మెల్యే, నాలుగు సార్లు ఎంపీ, మూడు సార్లు మంత్రి, రెండు సార్లు ముఖ్యమంత్రిగా పేద ప్రజలకు సేవలు అందించాడని అన్నారు. పేదల సంక్షేమం కోసం కృషిచేసిన వైఎస్ఆర్ ను పేద ప్రజలు మరువలేరన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు, పెదగాని సోమయ్య, మంగళపల్లి రామచంద్రయ్య, జీనుగ సురేందర్ రెడ్డి, కందాడి అచ్చిరెడ్డి, వెంకటాచారి, గంజి ప్రసాద్ రెడ్డి, నల్లపు రాజు, సోమిరెడ్డి, రామలింగం, కుషాల్, మనోహర్, శ్రీనివాస్, మధు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెస్సీ కెమిస్ట్రీలో గోల్డ్ మెడల్ సాధించిన తమ్మిశెట్టి సుష్మ

**- రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా స్వీకరణ**

**వరంగల్ సిటీ, జూలై 8 (ప్రజాజ్యోతి):** వరంగల్ నగరంలోని దేశాయిపేట టీచర్స్ కాలనికి చెందిన తమ్మిశెట్టి సుష్మ ఇంటిగ్రేటెడ్ ఎంఎస్సీ కెమిస్ట్రీ కోర్సులో ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పథకం సాధించారు. ఆదివారం కాకతీయ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్, యూనివర్సిటీ ఛాన్స్ లర్ జిష్ణుదేవ్ వర్మ, ఐఐసిటి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కే ప్రతాపరెడ్డి ల చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్నారు. తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు రోజా రాణి ల కూతురు తమ్మిశెట్టి సుష్మ బాల్యం నుండే విద్యాభ్యాసంలో చురుకుగా ఉండేది. పాఠశాల, కళాశాల స్థాయిలలో టాపర్ గా నిలిచేది. సుష్మ ప్రస్తుతం హైదరాబాదులోని ఐఐసీటీలో పీహెచ్డీ చేస్తున్నారు. సుష్మ కు గోల్డ్ మెడల్ రావడం పట్ల బంధువులు, స్నేహితులు మరియు కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.




# యూరియా కొరత..ఆందోళనకు దిగిన రైతన్న..!



**సంగెం,జూలై08(ప్రజాజ్యోతి):** మండలంలో యూరియా దొరకక అన్నదాతలు నానా ఇబ్బందులు పడుతున్నారు..సహకార సంఘాలలో యూరియా అందుబాటులో లేక అష్ట కష్టాలు పడుతున్నారు.మంగళవారం రోజున కాపులకనపర్తి సొసైటీ పరిదిలోని గవిచర్ల గ్రామానికి యూరియా వచ్చింది.రైతులు యూరియా కోసం రోడ్డెక్కి నిరసన తెలిపారు.కాసేపటి తర్వాత సొసైటీ తెరవడంతో ఒక్కొక్కరికి ఒక్కటి రెండు సంచులు ఇచ్చారు.గంటల్లోనే యూరియా అయిపోవడంతో చాలామంది రైతులు నిరాశ చెంది వెనక్కి వెళ్ళిపోయారు.రబీ సీజన్ లో వరి,మొక్కజొన్న,పత్తి,అధికంగా సాగు చేయడంతో ప్రస్తుతం వీటికి యూరియా వేయాల్సి ఉండడంతో డిమాండ్‌బాగాపెరిగిపోయింది.ఇప్పటికైనా ప్రభుత్వం,ఉన్నతాధికారులు యూరియా రైతులకు అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు

**వాజేడు, జూలై 08, (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల సమైక్య అధ్యక్షురాలు కుర్సం నాగలక్ష్మి అధ్యక్షతన ఇందిరా మహిళా శక్తి సంబరాల కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంచార్జ్ ఎంపీడీవో శ్రీకాంత్ నాయుడు పాల్గొని మాట్లాడుతూ ప్రతి మహిళ సంఘాలను, ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ఏపీఎం లక్ష్మీ దుర్గ మాట్లాడుతూ మహిళల లక్ష్యాలు, సంఘాలను బలోపేతం చేయడం, ఆర్థిక చేకూర్పు, వ్యవసాయ ఆధారిత జీవనోపాదులు, వ్యవసాయేతర జీవనోపాదులు, మానవ అభివృద్ధి, సామాజిక అంశాలు, విజయం సాధించిన మహిళల గుర్తింపు, మహిళలు చేసే ఉత్తమ కార్యక్రమాల గుర్తింపు వంటి అంశాలు ఈ మహిళా శక్తి కార్యక్రమంలో ఉన్నాయని అన్నారు. అదేవిధంగా గత సంవత్సరంలో సాధించిన ప్రగతిలో బ్యాంక్ లింకేజీ రుణాలు 150 సంఘాలకు గాను 868.77 లక్షల రుణాలను మంజూరు చేయించగలిగామని, వడ్డీ లేని రుణాలు వడ్డీ రాయితీ 335 సంఘాలకు గాను 38.39 లక్షలు మంజూరు చేయించుకోవడం జరిగిందని, న్యూ ఎంటర్ప్రైజెస్ యూనిట్లను 251 మందికి గాను 251 లక్షల రూపాయలు, చిరు వ్యాపారులకు, వ్యవసాయేతర అభివృద్ధికి గాను 177 మందికి 177 లక్షలు ఇప్పించి కొత్తగా 74 మందికి గాను 74 లక్షల రుణాలు మంజూరి చేసుకోవడం జరిగిందని, మండలంలో 96 మంది వికలాంగులతో 15 సంఘాలు ఏర్పాటు చేశామని, మండలంలో 541 సంఘాలు ఉండగా కొత్తగా 15 సంఘాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మండల సమైక్య ద్వారా 36 లక్షలతో బస్సు కొనుగోలు చేసి



విజయవంతంగా నడిపించుకొంటూ నెలకు 69,648 వేల రూపాయల ఆదాయం పొందుతున్నామని, 159 మంది ఇందిరమ్మ లబ్ధిదారులకి 1 కోటి 13 లక్షల ప్రపోజల్ తయారుచేసి ఇప్పటివరకు 99 మందికి 58 లక్షల 70 వేల రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. అలాగే భవిష్యత్తులో చేపట్టే 50 లక్షల రూపాయలతో చిల్లీ ప్రాసెసింగ్ సెంటర్ ఏర్పాటు, 540 మంది మహిళలతో 54 కొత్త సంఘాలు ఏర్పాటు చేసి రుణాలను ఇప్పించి చిన్న ఆహార శుద్ధి కేంద్రాల ఏర్పాటు చేయడం, సంఘాలలో ఉన్న ప్రతి మహిళ ఇన్సూరెన్స్ లో చేరే విధంగా చేయుటకు లక్ష్యంగాపెట్టుకున్నామని తెలిపారు. అనంతరం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ సతీష్‌కుమార్ మాట్లాడుతూ ఎంటర్ప్రైజెస్ ను ప్రోత్సహించేందుకు రుణాలు ఇవ్వడానికి సహకరిస్తామని, వంద శాతం రిపేమెంట్ చేస్తూసంఘాలు అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘాల ప్రతినిధులు, సెర్ఫ్ సిబ్బంది ఎన్.మల్లాచారి, కే.శంకరమ్మ, పి సత్యనారాయణ, అకౌంటెంట్ కే.గంగా భవాని, వివోఏలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# కడగుట్ట తండాలో ఘనంగా సీత్లా పండుగ



**జనగామ (కొడకండ్ల) జూలై 8 (ప్రజాజ్యోతి) :** మండలంలోని కడగుట్ట తండా గ్రామంలో మంగళవారం సీత్లా పండుగ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గిరిజనుల ఆరాధ్య దైవం సీత్లా భవానికి గిరిజనులు తండాలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఘనంగా సీత్లా పండుగను నిర్వహించారు. పాడిపంటలు, పిల్లాపాపాలను చల్లగా చూడాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, అమ్మవారికి గ్రామ పెద్దలు, గ్రామస్తులు, పిల్ల పాపలతో కలిసి నైవేద్యాలు పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు.

# ప్రజల హృదయంలో చిరస్మరణీయుడు స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి

## - ఘన నివాళులర్పించిన మంత్రి సీతక్క...



**కొత్తగూడ జులై 8 ప్రజా జ్యోతిః**
కొత్తగూడ మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లొస్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జయంతి సందర్భంగా... వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క.. ఈ సందర్భంగా మంత్రి సీతక్కమాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు పాదయాత్ర చేసి ప్రజలను ఏకం చేసి ఇటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మన దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో సింహభాగం వహించిన వైయస్సార్ ఆనాడు పెట్టిన సంక్షేమ పథకాలే ప్రజలకు నిస్వార్ధంగా అందినాయి.మహాత్మా గాంధీ ఉపాధి హామీ, అభయ హస్తం, ఇందిరమ్మ ఇల్లు, రైతులకు ఉచిత విద్యుత్తు, 108 అంబులెన్స్, ఉచిత విద్య, ఫీజు అంబెర్స్, ఆరోగ్యశ్రీ.... వృద్ధాప్య పింఛన్లు అంతర్జాతీయ విమానాశ్రయం, హైదరాబాద్ రింగ్ రోడ్డు, జాతీయ ప్రధాన రహదారులు, ఆలయ అభివృద్ధి పనులు, గ్రామ గ్రామాన ప్రభుత్వ హాస్పిటల్స్, ప్రభుత్వ పాఠశాలలు జలయజ్ఞం మంచినీటి సౌకర్యం, ప్రాజెక్టు చెరువుల అభివృద్ధి పనులు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చెందుతుంది నేటికీ వారి సంక్షేమ పథకాలే ఆదర్శం . వారి జయంతి సందర్భంగా.. కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి, సుంకరబోయిన మొగిలి కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు.లావణ్య వెంకన్న జిల్లా నాయకులు.బానోత్ విజయ రూప్సింగ్ మాజీ ఎంపీపీ %ద% జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి. పులుసం పుష్పలత శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి.బిట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి .కాడబోయిన జంపయ్య మాజీ వైస్ ఎంపీపీ.బోయినేని ప్రశాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు.వజ్జ వెంకటలక్ష్మి సురేందర్ మాజీ సర్పంచ్.బొల్లు రమేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్.గుమ్మడి సమ్మయ్య కొత్తగూడ టౌన్ అధ్యక్షులు, వెలుదండి వేణు మండల నాయకులు. హలవత్ సాలూకి సురేష్ మాజీ ఎంపిటిసి కొత్తగూడ.మహమ్మద్ యాకుబ్ పాషాటౌన్ ప్రధాన కార్యదర్శి బుర్కా పుష్పలత నరేందర్ మాజీ ఎంపిటిసి కొత్తగూడ.నోముల ప్రశాంత్ యాదవ్ జిల్లా యూత్ నాయకులు, వల్లపు రంజిత్ జిల్లా ఓబీసీ నాయకులు. రాజం సాంబయ్య.బాలరాజు, కత్తుల వెంకన్న, గొందిరాజు, ముడిగ సంతోష్, దేశీయ, భీరెల్లి సతీష్ , కే బిక్షపతి ,మహేందర్, వెంకన్న, దేవర శ్యాంసుందర్,సంఘీ సంపత్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# చుక్క రమేష్ మృతికి కారణం మంత్రి సీతమ్మనే

## - బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**
చుక్క రమేష్ మృతికి కారణం మంత్రి సీతమ్మనేనని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి %ద% మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి ఆరోపించారు.మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి %ద% మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..చుక్క రమేష్ అనే వ్యక్తి మృతికి మూల కారణం మంత్రి సీతక్క నేనని,కాంగ్రెస్ నాయకులు బెదిరింపులు వేధింపులే కారణమని అన్నారు.చుక్క రమేష్,కుమ్మరి నాగయ్య కుటుంబాలను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పరామర్శించిన విషయం సీతక్కకు తెలుసా..? అని ప్రశ్నించారు.మీ కుటుంబం లోని గొడవలు గురించి మేము ఏమైనా ఎప్పుడైనా మాట్లాడామా...నీ కొడుకు నీపై ఎన్నో సార్లు కొట్టాడు మేము అది చెప్పా మా..?వాట్సాప్ మెసేజ్ చేసిన రమేష్ పై పోలీసులతో ఒత్తిడి చేయించింది మంత్రి సీతక్క కాదా..అని విమర్శించారు. శాంతియుతంగా నిరసన చేస్తాం అంటే అనుమతి లేదన్న పోలీసులు కాంగ్రెస్ బైక్ ర్యాలీకి ఎలా అనుమతి ఇచ్చారని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై ఎంత ఒత్తిడి తెచ్చినా ఒడిదోడుకులను ఓర్చుకుని నిరసన దీక్ష విజయవంతం చేశారని స్పష్టం చేశారు. సీతక్క నిర్ణయాలు వల్ల జిల్లా అధికార యంత్రాంగం, పోలీస్ శాఖ ఇబ్బందులు ఎదురుకుంటుంది. ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై పోలీస్ కేసులు,పొలిటికల్ బెదిరింపులు చేస్తున్నారని, సీతక్క ఆదివాసీని అనే ముసుగులో దౌర్జానితనం చేస్తున్నదని,కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ఎరువులు లేక అరిగోసలు పడుతున్నారు.ఫారెస్ట్ అధికారులను పెట్టి గిరిజనులపై దాడులు చేస్తున్నది మీరుకాదా.. అని ప్రశ్నించారు.ములుగు జిల్లాలో అభివృద్ధికి కారణం బిఆర్ఎస్ పార్టీ కాదా అని అన్నారు.మా కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్లలో అనర్హులకు ఇండ్లు ఇస్తున్నారని,మంగపేటలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మంత్రిని నిలదీస్తుంటే పోలీసులు అడ్డుపడ్డారని అన్నారు.రూ.50వేలు ఇస్తేనే ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నారని కాంగ్రెస్ కార్యకర్త బహిరంగంగా చెప్పాడని తెలిపారు.మేము ఆరోపణలు చేస్తున్నామన్న మంత్రి..మరి వారి కార్యకర్తలు నిలదీతకు సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి రామసహాయం శ్రీనివాస్ రెడ్డి,ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి, తుమ్మ మల్లారెడ్డి,ఆకుతోట చంద్రమౌళి,టౌన్ ప్రెసిడెంట్ చెన్నవిజయ్, గొర్రెసమ్మయ్య, కవ్వంపల్లి బాబు,గండి కుమార్,ఇర్ప విజయ, వాంకుడోత్ రాందాసు, దూడబోయిన శ్రీను,గజ్జి నగేష్,అజ్మీర యశ్వంత్, కవ్వంపల్లి రాజు,దేవర రాజు పాల్గొన్నారు.

# పాఠశాలలో మొక్కలు నాటిన కార్పొరేటర్ పల్లం పద్మ



**వరంగల్ సిటీ, జూలై 8 (ప్రజాజ్యోతి):**
వరంగల్ తూర్పు నియోజకవర్గం 32వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆకారపు వీరలక్ష్మి పాఠశాలలో మొక్కలు నాటి వనమహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవంలో ఈ ఏడాది 18 కోట్ల మొక్కలు నాటాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుంది. ప్రతి ఒక్కరూ వారి నివాసాలలో మరియు పరిసరాలలో మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సముద్రాల రాజు, ఉపాధ్యాయులు కవిత, శోభారాణి, రాధిక, శ్రీధర్, వాసుదేవ్ మరియు విద్యార్థులు తల్లిదండ్రులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బీరన్న దేవాలయం హుండీ లెక్కింపు

**వరంగల్ సిటీ, జూలై 8 (ప్రజాజ్యోతి):**నగరంలోని ఉర్సు కరీమాబాద్ లో గల శ్రీ బీరన్న స్వామి దేవాలయం హుండీ లెక్కింపు మంగళవారం చేశారు. తొలి ఏకాదశి మహా పర్వదినంన కురుమ కులస్తులు బీరన్న స్వామి దేవుని బోనాల జాతరలో పాల్గొని స్వామి వారికి దర్శించి భక్తులు హుండీ లో వేసిన కట్న కానుకలను చైర్మన్ మరుపల్ల రవి ఆధ్వర్యంలో దేవాలయంలో ధర్మకర్తల మండలి సభ్యులు లెక్కించారు. ఈ సందర్భంగా చైర్మన్ మరుపల్ల రవి మాట్లాడుతూ స్వామి వారిని దర్శించుకుని తమ కోరికలు నెరవేరినందుకు భక్తులు నగదు, వస్తు రూపేనా హుండీ లో వేసినారని అట్టి హుండీలను లెక్కించగా 45 వేల 606 రూపాయలు నగదు, అక్క మహంకాళి కామరాతి దేవతలకు తమ కోరికలు నెరవేరి నందులకు భక్తులు గౌడ సంతోష్ సౌమ్య దంపతులు బంగారు పుస్తెలను, మట్టెలను సమర్పించినారు. ఉర్సు బీరన్న బోనాల జాతర విజయవంతం కావడానికి అన్ని విధాల సౌకర్యములు ఏర్పాటు చేసిన మహానగరపాలక సంస్థ మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ బాజ్ పాయ్, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేసిన ఏసీపి శుభం ప్రకాష్, మిల్స్ కాలనీ సిఐ బొల్లం రమేష్, ఎస్సై శ్రీకాంత్, సురేష్, సాంబయ్యలతో పాటు పోలీస్ సిబ్బందికి కరీమా బాద్ ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ ఏడి పాలడుగు చంద్రమౌళి, ఏ ఈ దేవరాయ సంపత్ లకు ధర్మకర్తల మండలి కృతజ్ఞతలు తెలిపారు. హుండీ లెక్కింపులో ధర్మకర్తలు మిర్యాల కుమారస్వామి, మండల ప్రమీల, గౌడ కోటేశ్వర్, మరుపల్ల గౌతం, పూజారి బలభద్ర భాస్కర్ లు ఉన్నారు.



# సార్వత్రిక సమ్మెకు మద్దతు తెలిపిన యు.ఎస్.పి.సి

**హనుమకొండ, జూలై 8 (ప్రజాజ్యోతి):**
దేశవ్యాప్తంగా జూలై 9న జరుగుతున్న సార్వత్రిక సమ్మెకు సంఘీభావంగా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం హనుమకొండలోని కాలేజ్ సెంటర్లో ప్రదర్శన మరియు ర్యాలీ నిర్వహించడం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక కర్షకులకు వ్యతిరేకంగా అనేక నల్ల చట్టాలు తీసుకొచ్చి శ్రమ దోపిడీ చేస్తున్నాయని ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లని వెంటనే రద్దు చేయాలని వక్తలు డిమాండ్ చేశారు. ఈ ప్రదర్శన మరియు ర్యాలీలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర నాయకులు నన్నే బోయిన తిరుపతి రాష్ట్ర నాయకులు రావుల రమేష్, కడారి భోగేశ్వర్ జిల్లా నాయకులు ఊట్కూరి అశోక్, సత్యనారాయణ, టి కుమార్, సుజన్, ప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి జన్మదిన వేడుకలు

**బయ్యారం,,జులై 8. ప్రజా జ్యోతిః**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆ పార్టీ శ్రేణులు మంగళవారం బయ్యారంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు,మండల నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు.ఈ కార్యక్రమానికి మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ మోడీ పాలనలో దేశం సుభిక్షంగా ఉందని ఇల్లందు నియోజకవర్గంలోని బిజెపి పార్టీని గడపగడపకు తీసుకువెళ్లేందుకు జిల్లా అధ్యక్షుడు ఆదేశాలతో ముందుకు వెళతామని తెలిపారు.అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్,కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్,అడపు జై,నాద్దునూరి మంగమ్మ,మోకాళ్ళ



విశ్వేశ్వరరావు,వన్నురామారావు,దెరంగుల రాంబాబు,కనకయ్య, విశ్వనాదం,దాసరి క్రాంతి,విజయ,జెర్రిపోతుల శ్రీనివాస్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి, జయంతి వేడుకలు

**-భూక్యా ప్రవీణ్ నాయక్.**

**బయ్యారం,జులై 8. ప్రజా జ్యోతిః**
ప్రజల నేత,తెలుగు ప్రజల గుండె చప్పుడు, దివంగత ముఖ?్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్ ఘనంగా నివాళులు అర్పించారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా రెండుసార్లు బాధ్యతలు స్వీకరించి తన సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో ఇప్పటికీ చెరగని ముద్ర వేసుకున్నారు.సుధీర్ఘ పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను తెలుసుకుని ఆ కష్టాలనే సంక్షేమ పథకాలుగా రూపుదిద్ది ఎంతోమంది అభిమానాన్ని సంపాదించుకు న్నారన్నారు.2004లో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తన తొలి సంతకం ఈ ఉచిత కరెంట్ ఫైల్ మీదే పెట్టారు. ప్రతిపక్షాల నుంచి ఎన్నో విమర్శలు వచ్చినా పట్టించుకోకుండా రైతులకు ఉచిత కరెంట్ అందించిన ఘనత ఆయనకే దక్కుతుంది.ఒకప్పుడు ఉన్నత చదువులు చదువుకోవాలంటే లక్షల్లో ఫీజులు కట్టాల్సిన పరిస్థితి ఉండేది. 2004లో అధికారంలోకి వచ్చిన వైఎస్ వెంటనే విద్యా సంస్కరణలు తీసుకొచ్చారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని అమల్లోకి తెచ్చారు.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆలోచనలో నుంచి వచ్చిన మరో మానసపుత్రిక జలయజ్ఞం. అన్నదాతల కష్టాలను ప్రత్యక్షంగా చూసిన వ్యక్తిగా పొలాలకు సాగునీటిని అందించాలనే



సంకల్పంతో జలయజ్ఞం తీసుకొచ్చారు.రూ.2 రూపాయలకే నాణ్యమైన బియ్యాన్ని పేదలకు అందించారు.ఎన్నో పేద, మధ్యతరగతి కుటుంబాల కడుపు నింపారు.ఇందిరమ్మ ఇళు పేదవాడి సొంతింటి కలనున నిజం చేయడానికి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఇందిరమ్మ ఇళ్లను తీసుకొచ్చారు.అర్హులైన పేదవాళ్లను గుర్తించి ఇళ్ల స్థలాలు, పక్కా ఇళ్లు కట్టించి ఇచ్చారు.రైతు రుణమాఫీని తీసుకొచ్చిన ఘనత కూడా వైఎస్‌కు దక్కుతుంది. గతంలో పండిన పంటకు గిట్టుబాటు ధరలేక, పంటకు పెట్టిన పెట్టుబడి కూడా తిరిగిరాక, బ్యాంకులకు వడ్డీలు, రుణాలు చెల్లించలే రైతన్నలు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉండేది. అలాంటి సమయంలో ఆపద్భాంధవుడిలా రుణమాఫీని ప్రవేశపెట్టారు.108 వాహనాల గురించి పెద్దగా చెప్పనక్కర్లేదు. కుయ్, కుయ్ అంటూ వచ్చి ఆపదలో ఉన్నవారిని ఆస్పత్రులకు చేర్చడంలో 108ది కీలక పాత్ర. దేశవ్యాప్తంగా ఎన్నో రాష్ట్రాలకు ఈ వాహనాలను పరిచయం చేసిన ఘనత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికే దక్కుతుంది.ఆరోగ్య శ్రీ పథకం పేరు చెప్పగానే కచ్చితంగా ఎవరికైనా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి గుర్తు వస్తారు. స్వతహాగా డాక్టర్ అయిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేద ప్రజల కోసం తీసుకొచ్చిన గొప్ప పథకం.ఈ పథకం ద్వారా లబ్ది పొందిన ఎన్నో కుటుంబాలు ఇప్పటికీ వైఎస్సార్‌ను ఓ దేవుడిలా కొలుస్తున్నారని ప్రవీణ్ నాయక్ అన్నారు.

# ఘనంగా స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు.

**నేటికీ వారి సంక్షేమ పథకాలే ఆదర్శం**

**బయ్యారం జులై 8 ప్రజా జ్యోతిః**
మహబూబాబాద్ జిల్లాబయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బయ్యారం బస్టాండ్ సెంటర్ లోని స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహం వద్దస్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జయంతి సందర్భంగా... వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించి కేక్ కట్ చేసి ఘనం సంబురాలు జరుపుకున్న బయ్యారం మండల కాంగ్రెస్ నాయకులువారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు పాదయాత్ర చేసి ప్రజలను ఏకం చేసి ఇటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మన దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో లిసింహభాగం వహించిన వైయస్సార్ ఆనాడు పెట్టిన సంక్షేమ పథకాలే ప్రజలకు నిస్వార్థంగా అందినాయి.మహాత్మా గాంధీ ఉపాధి హామీ, అభయ హస్తం, ఇందిరమ్మ ఇల్లు రైతులకు ఉచిత విద్యుత్తు, 108 అంబులెన్స్, ఉచిత విద్య, పీజు అంబెర్స్, ఆరోగ్యశ్రీ.... వృద్ధాప్య పింఛన్లు అంతర్జాతీయ విమానాశ్రయం, హైదరాబాద్ రింగ్ రోడ్డు, జాతీయ ప్రధాన రహదారులు, ఆలయ అభివృద్ధి పనులు, గ్రామ గ్రామాన ప్రభుత్వ హాస్పిటల్స్, ప్రభుత్వ పాఠశాలలు జలయజ్ఞం మంచినీటి సౌకర్యం, ప్రాజెక్టు చెరువుల అభివృద్ధి పనులు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో



సంక్షేమ పథకాలు ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చెందుతుంది నేటికీ వారి సంక్షేమ పథకాలే ఆదర్శం అన్నారు .ఈ కార్యక్రమంలో బయ్యారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, జిల్లా కార్యదర్శి ములుకూరి వీరారెడ్డి, బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ఎస్టి సెల్ నాయకుడు బానోత్ రాము నాయక్, తగిర సత్తిరెడ్డి సొసైటీ డైరెక్టర్లు గాడుద్దుల కేతమల్లు, జులకంటి సీతారాంరెడ్డి, పగడాల శ్రీనివాస్, పోతుగంటి సుమన్, చెరుకుపల్లి నర్సయ్య, సూరం రవీందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# జనహృదయనేతకు ఘన నివాళి



**వెంకటాపురం జులై 08 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో మంగళవారం దివంగత నేత,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉమ్మడి రాష్ట్రాన్ని సంక్షేమ యుగానికి తీసుకెళ్లిన మహానేత,అభివృద్ధికి దిశా నిర్దేశం చేసిన నాయకుడిగా తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా ఎల్లప్పుడూ నిలిచి ఉంటారని అన్నారు.రైతులకు రుణమాఫీ,ఉచిత కరెంటు,విద్యార్థులకు ఫీజులు,ఫీజు రియంబర్మెంట్స్,ఆరోగ్యశ్రీ,108,104 పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు ఇలాంటి అనేక పథకాలను ప్రవేశపెట్టిన మహా నాయకుడని కొనియాడారు.తెలంగాణలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాల కనుగుణంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పరిపాలన కొనసాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,పిఎసిఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు,ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మన్యం సునీల్ బాబు,బ్లాక్ అధ్యక్షులు చిడెం సాంబశివరావు,యూత్ అధ్యక్షులు చిట్టెం సాయి కృష్ణ,పల్నాటి ప్రకాష్ రావు,మాజీ ఎంపిటిసి కొండపర్తి సీతాదేవి,సీనియర్ నాయకులు మద్దుకూరి ప్రసాద్,జల్లిగంపల కళాధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు చేయూత

**వరంగల్, జులై 08 (ప్రజాజ్యోతి):**



ఇటీవల కురిసిన వర్షాలకు వరంగల్ జిల్లా కొత్తపేట గ్రామం లోని ప్రభుత్వ పాఠశాల ప్రాంగణమంతా నీటితో నిండి, బురదమయంగా మారింది. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. సమస్య ను గ్రామస్తులు మేకల నవీన్ కు తెలపగా, సహృదయంతో దాదాపు రూ. 7500 లతో ఒక లారీ మొరం తీసుకువచ్చి స్కూల్ ప్రాంగణంలో పోయించడం జరిగినది. దీంతో నవీన్ కు ఉపాధ్యాయులు, విద్యార్థులు ధన్యవాదాలు తెలియజేశారు. మేకల నవీన్ మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ ముందుటానని అన్నారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి కార్యక్రమం

**జనగామ (కొడకండ్ల) జూలై 8 (ప్రజాజ్యోతి) :** ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖరరెడ్డి 76 జయంతి సందర్భంగా మంగళవారం మండల పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.



ఈసందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ అబివృద్ధి సంక్షేమం తెలుగు ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న, మరుపురాని మహానేత, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, మధ్య తరగతి కుటుంబాలకు, కార్పొరేట్ ఆసుపత్రిలో, వైద్యం చేసుకునేందుకు ఆరోగ్యశ్రీ, రైతు కళ్ళల్లో ఆనందం నింపడానికి, ఉచిత విద్యుత్, రుణమాఫీ ఇలాంటి సంక్షేమ పథకాలు, సంకల్పంతో ముందుకు తీసువచ్చిన మహానేత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు మసురం రవీందర్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చదువుకోవడం బాల బాలికల హక్కు

### - సెక్టోరియల్ ఆఫీసర్ సుభాష్



**వరంగల్ సిటీ, జూలై8(ప్రజాజ్యోతి):** నగరంలోని రంగశాయిపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఊటుకూరి అశోక్ అధ్యక్షతన మంగళవారం మెగా పేరెంట్ టీచర్ (పిటిఎం) మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా సెక్టోరియల్ అధికారి సుభాష్ హాజరైనారు. పేరెంట్ టీచర్ మీటింగును ఉద్దేశించి సుభాష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని క్వాలిఫైడ్ టీచర్స్ ఉంటారని, ప్రభుత్వం అనేక రకాల సౌకర్యాలు విద్యార్థులకు కల్పిస్తుందని, ఉచిత రుచికరమైన మధ్యాహ్న భోజనం, ఉచిత ఏకరూప దుస్తులు, ఉచిత పాఠ్యపుస్తకాలు ఉచిత నోట్ బుక్స్, వారానికి మూడుసార్లు రాగి జావా అందిస్తుందని ఎలాంటి ఫీజు లేకుండా ప్రభుత్వమే అన్ని సౌకర్యాలు సమకూర్చుందని, వీటిని ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. మనం కష్టపడి సంపాదించే డబ్బులను ప్రైవేటు యాజమాన్యానికి ఇచ్చి మనం నష్టపోవద్దని కోరారు. విద్యాహక్కు చట్టం ప్రకారం బడి ఈడు గలిగిన పిల్లలందరూ ఖచ్చితంగా చదువుకోవాలని చదువుకోవడం పిల్లల హక్కు అని, విద్యార్థులందరూ రోజు పాఠశాలకు వచ్చేలా తల్లిదండ్రులు కృషి చేయాలని, ప్రతిరోజు స్కూలుకు వెళ్లి వచ్చిన తర్వాత పిల్లలతో చదివించాలని పిల్లలు చదువుకోవడానికి అనుకూలమైన వాతావరణాన్ని మీ ఇండ్లలో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి తల్లిదండ్రులు ఈ దిశగా ఆలోచించి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని ప్రతి నెల జరిగే తల్లిదండ్రుల సమావేశానికి తప్పకుండా హాజరుకావాలని ఆయన కోరారు. ప్రధానోపాధ్యాయులు ఊటుకూరి అశోక్ మాట్లాడుతూ మన పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మన టీచర్లు బోధిస్తున్నారని, పిల్లలను ప్రతిరోజు పాఠశాలకు పంపించాలని తల్లిదండ్రులు ఆ దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యాదగిరి యుగంధర్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సీతక్క



**కొత్తగూడ జూలై 8 ప్రజజ్యోతి:** కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు యాదగిరి కిరణ్ వారి తండ్రి యాదగిరి యుగంధర్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు నేడు వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయాన్ని అందజేసిన మంత్రి సీతక్క అనంతరం యుగంధర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించినారు.వారి కుటుంబానికి ఎల్లప్పుడు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొగిలి యాదవ్, రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి బిట్ల శ్రీనివాస్ మాజీ ఎంపీపీ విజయ రూప్సింగ్ మండల అధికార ప్రతినిధి ఈర్ప రాజేశ్వర్ కొత్తగూడ మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

### ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వైయస్సార్

### కాంగ్రెస్ పార్టీ టేకుమట్ల మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్.

**టేకుమట్ల జులై 08 ప్రజాజ్యోతి న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆయన ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకంలో చిరంజీవిగా బతికే ఉన్నాడని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్.అన్నారు.వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను మండలంలోని వెలిశాల గ్రామంలో కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగారాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ హాజరైనారు.ఈ సందర్భంగా మాట్లాడుతూఎంబిబిఎస్ పూర్తిచేసి వైద్య సేవలను చేస్తూ ఎంతోమంది ప్రాణాలు కాపాడినఆయన,క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలు సరైన లబ్ధిదారులకు అందుతలేవని 1978 లో రాజకీయాల్లోకి వచ్చి తొలిసారి గా ఎమ్మెల్యేగా గెలుపొందినారు.అప్పుడు విద్యాశాఖ,ఆరోగ్య శాఖ మంత్రిగా ఉండి మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టినారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా నాలుగు సార్లు ఎంపీగా ఓటమి ఎరుగని నాయకునిగా ఆయన 2004,2009 లో రెండుసార్లు ముఖ్యమంత్రి అయ్యే వరకు ప్రజల గుండెల్లో తనకంటూ ప్రత్యేక స్థానాన్నిసంపాదించుకున్నారు.2003 లో ప్రతిపక్ష నేతగా1,467 కిలోమీటర్ల పాదయాత్ర చేస్తూ,రైతుల కష్టాలు ప్రజా సమస్యలను తెలుసుకుని,2004 లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి అయ్యారు.ముఖ్యమంత్రి కాగానే,రైతుల కోసం రైతు రుణమాఫీ,ఉచిత విద్యుత్తు,జలయజ్ఞం పేరుతో నీటి ప్రాజెక్టులు చేపట్టడంతో పాటు, ఇండ్లు లేని



పేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించాడు. నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టి కోట్లాది రూపాయల వైద్యాన్ని నిరుపేదలకు అందించి ప్రాణాలు నిలబెట్టి,ప్రతి ఆసుపత్రికి అంబులెన్స్ లను ఏర్పాటుచేసినారు. ప్రభుత్వ విద్యను ప్రజలకుఅందుబాటులోకి తీసుకొచ్చారు. విద్యను సైతం కార్పొరేట్ స్థాయిలో అందించేందుకు ఫీజు రియంబర్స్మెంట్ పథకం ద్వారా గ్రామీణ ప్రాంత నిరుపేద విద్యార్థులను విద్యావంతులుగా తీర్చగలిగారు.సంక్షేమ సారథిగా,ప్రజా సేవకుడిగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రజల గుండెల్లో వైయస్సార్ చెరగని ముద్ర వేసుకున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండిసుదర్శన్,ఉపాధ్యక్షుడు వీరేశం,జిల్లా నాయకులు దొంతుల శ్రీనివాస్,పొన్నం సాంబయ్య,శాస్రాల కిరణ్,మండల,జిల్లా నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్న అనంతోజు క్రాంతి కుమార్

**జనగామ (కొడకండ్ల) జూలై 8 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రానికి చెందిన అనంతోజు క్రాంతి కుమార్ గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నారు. కొడకండ్ల మండలానికి చెందిన క్రాంతికుమార్ అనంతోజు, కాకతీయ విశ్వవిద్యాలయం 23వ దీక్షాంతోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయం చాన్సలర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా (పిహెచ్.డీ.) అందుకున్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి, శాంతిస్వరూప్ భట్నాగర్ అవార్డు గ్రహీత ఐఐసిటి డైరెక్టర్ డా. శ్రీనివాస్ రెడ్డి, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం, పిహెచ్.డి. పరిశోధన మార్గదర్శకుడు పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ రాజేంద్ర కట్ల హాజరై ఉండటం ఈ ఘట్టాన్ని మరింత గౌరవవంతంగా మార్చింది. "భారతదేశంలో ఆర్థిక అక్షరాస్యత మరియు డిజిటల్ ఆర్థిక వ్యవస్థ %-% తెలంగాణ రాష్ట్రంలోని ఎంపిక నగరాలపై ఒక అధ్యయనం" అనే అంశంపై క్రాంతికుమార్ విజయవంతంగా పరిశోధన పూర్తి చేశారు.



కొడకండ్ల గ్రామంలో తన ప్రాథమిక విద్యను పూర్తి చేసిన ఆయన, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బీకాం, ఎంకాం, ఎంబీఏ వంటి ఉన్నత విద్యను అభ్యసించారు. పలు జాతీయ, అంతర్జాతీయ పత్రికల్లో తన పరిశోధన పత్రాలు ప్రచురించడంతో పాటు, యూజీసీ నెట్ అర్హతను కూడా సాధించారు. ఈ గౌరవాన్ని పురస్కరించుకొని, ఆయన స్నేహితులు, బంధువులు, గ్రామస్తులు ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. సాధారణ గ్రామీణ నేపథ్యంలో ఉన్నత విద్యలో ఈ స్థాయి గౌరవాన్ని పొందడం యువతకు ఒక గొప్ప ప్రేరణగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి కార్యక్రమం




**జనగామ (కొడకండ్ల) జూలై 8 (ప్రజాజ్యోతి) :** ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖరరెడ్డి 76 జయంతి సందర్భంగా మంగళవారం మండల పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ అబివృద్ధి సంక్షేమం తెలుగు ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న, మరుపురాని మహానేత, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, మధ్య తరగతి కుటుంబాలకు, కార్పొరేట్ ఆసుపత్రిలో, వైద్యం చేసుకునేందుకు ఆరోగ్యశ్రీ, రైతు కళ్ళల్లో ఆనందం నింపడానికి, ఉచిత విద్యుత్, రుణమాఫీ ఇలాంటి సంక్షేమ పథకాలు, సంకల్పంతో ముందుకు తీసువచ్చిన మహానేత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు మసురం రవీందర్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ కొడకండ్ల ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహణ



**జనగామ (కొడకండ్ల) జూన్ 8 (ప్రజాజ్యోతి) :**
లయన్స్ క్లబ్ ఆఫ్ కొడకండ్ల ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని పద్మశాలి మార్కండేయ భవనంలో మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ హైదరాబాద్ వారి సహకారంతో హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రజల నుండి అపూర్వ స్పందన లభించింది కొడకండ్ల మండల కేంద్రంతో పాటు పక్క గ్రామాల ప్రజలు 400 మంది వరకు ప్రజల హెల్త్ క్యాంప్ లో పరీక్షలు చేయించుకున్నారు. హైదరాబాద్ నుండి వచ్చిన 10మంది వైద్య బృందంచే వివిధరకాల జబ్బులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసారు. అవసరమైన వారికి పరీక్షలు, స్కానింగ్, ఆపరేషన్లు కొరకు ఉచితంగా బుధవారం ఉదయం 9 గంటలకు పద్మశాలి భవన్ వద్ద బస్సు ఏర్పాటు చేసి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రీజియన్ చైర్మన్ దామెర సరేష్, జోన్ చైర్మన్ చిదురాల నవీన్ కుమార్ పాల్గొన్నారు. హాస్పిటల్ వైద్యులు మాట్లాడుతూ అవసరమైన వారికి వైద్య పరీక్షలు, స్కానింగ్ బుధవారం హాస్పిటల్ లో ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమములో 400 మందికి బీపీ షుగర్ ఈసీజీ పరీక్షలు, కంటిపరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకరించిన లయన్ సభ్యులకు క్లబ్ అధ్యక్షుడు గాజుల రాములు, ప్రధాన కార్యదర్శి పసునూరి మధుసూదన్ , ట్రెజరర్ నేతి కొండయ్య ధన్యవాదములు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వైద్య బృందం, గ్రామ ప్రజలు, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుడు ఎనగందుల ఉప్పలయ్య కుటుంబాన్ని పరామర్శించిన

### బిఆర్ఎస్ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి.



**రాయపర్తి జూలై 8 ప్రజా జ్యోతి:**
రాష్ట్ర మాజీ మంత్రిఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారంవరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుడు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎనగందుల ఉప్పలయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ ను పంపిణి చేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.మరియు రాయపర్తి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, గారే నర్సయ్య ఫౌండేషన్ ప్రతినిధులు లేతా కుల మధుకర్ రెడ్డి,గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, మండల పార్టీ నాయకులుఎనగందుల యాదగిరి,పెద్దగోళ్ళ రాజ్, కంది ప్రభాకర్, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, పోగులకొండ వేణు, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, ఉబ్బని సింహాద్రి, కుంట రాంబాబు, బల్లెం యాదగిరి, మైస వెంకటేశం,గుడ్ల గురునాథం, చందు లక్ష్మన్, పెద్దగోని జీవన్,గారే నరేష్,%ఎం% యాకూబ్‌లి స్థానిక నాయకులు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేటిఆర్ నాతో పెట్టుకుంటే నాశనమైపోతావ్

### - మీడియా సమావేశంలో ఫైర్ అయిన మంత్రి సీతక్క



**ములుగు :** నాపై బిఆర్ఎస్ వాళ్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారు.నాతో పెట్టుకుంటే కేటిఆర్ నాశనమైపోతావని మంత్రి సీతక్క ఫైర్ అయ్యారు. మంగళవారం ములుగులో మంత్రి సీతక్క విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు.నాకు నీలాగా కుల,ధన బలం లేదు.నా నియోజకవర్గ ప్రజలే నాకు బలం.నీ చెల్లి నీ మీద దుమ్మెత్తి పోస్తోంది. ముందుగా అది చూసుకో.. కేటిఆర్ మిడతల దండుతో ములుగుపై పడ్డాడు అంటూ మండిపడ్డారు.చిల్లర రాజకీయాలు మానండి నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వివరించండి.కేటిఆర్ మీ చెల్లి నీమీద దుమ్మెత్తి పోస్తుంది.ఆమె సంగతి ఏందో చూడుమని సలహా ఇచ్చారు.నాతో పెట్టుకుంటే నీకు వచ్చేది ఏంలేదు.
నీలాగా కుల బలము తన బలము అహంకార బలము నావద్ద లేదని,నాకెవరూ లేరు.ఉన్న అన్న కూడా ఉద్యమంలో చనిపోయాడని పేర్కొన్నారు.నాకు నియోజకవర్గమే నాకు అండ అని,ములుగు ప్రజలు దీవిస్తే మంత్రిని అయ్యానని అన్నారు.నువ్వు నిర్వహించిన పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కు నేను మంత్రయితే కేటిఆర్ తట్టుకోవట్లేదని అన్నారు.అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు.అబద్ధపు ప్రచారం చేస్తే కేటిఆర్ నాశనమై పోతాడని తెలిపారు.ఇంట్లో ఆడబిడ్డను నువ్వు కుట్రలు కుతంత్రాలతో వేధిస్తున్నావు. ములుగులో ఇందిరమ్మ పాలన ప్రజాస్వామ్య పాలన సాఫీగా సాగుతోంది. ఇబ్బందులు నిర్బంధాలు లేవు,నామీద ఉన్న అభిమానాన్ని,ములుగు అభివృద్ధిని అడ్డుకునేందుకు కేటిఆర్ కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు.పక్క నియోజకవర్గాలలో చిత్తుగా ఓడిపోయి అక్కడ ఎవరు పట్టించుకోక ఇక్కడికి వచ్చి డ్రామాలు చేస్తున్నారు. కేటిఆర్ నిజంగా మనిషి అయితే పోలీసు రాజ్యం ములుగులో ఉందని నిరూపిస్తావా..? అని మండిపడ్డారు.మీహాయంలో మా కార్యకర్తల మీద ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేశారు.లక్ష్మీదేవిపేట,చల్వాయితో పాటు ఎన్నో గ్రామాల యువకుల మీద మీరు కేసులుపెట్టి వేధించారు.చర్చకు సిద్ధమా..?అని ప్రశ్నించారు.ములుగులో శాంతియుత వాతావరణం ఉంది.ప్రజా స్వామ్య పాలన కొనసాగుతోందని అన్నారు. దొర అహంకారంతో కుట్రలను రాష్ట్ర ప్రజలు ములుగు ప్రజలు అర్థం చేసుకున్నారు.మీరు శాంతి యుత ధర్నా చేసుకుంటామని చెప్పి మంత్రుల కాన్వాయ్ ని అడ్డుకునే ప్రయత్నం ఎందుకు చేశారని ప్రశ్నించారు.మీకు రాజకీయ డ్రామాలు తప్పా..బాధిత కుటుంబాలను ఆదుకునే సోయిలేదు.ములుగు నియోజకవర్గంలో 90 శాతం ఎస్సీ,ఎస్టీ,బిసి పోలీస్ అధికారులు ఉన్నారు.వారి మనోస్థైర్యాన్ని దెబ్బతీసేలా మీరు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.మీ హయాంలో ములుగు నియోజకవర్గంలో మీ మంత్రులు పర్యటిస్తే విపక్ష నేతలను హౌస్ అరెస్టులు చేసేవారని,తాగడానికి కనీసం మంచినీళ్లు కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. చల్వాయిలో రమేష్ అనే యువకుడు ఆత్మహత్య చేసుకుంటే..మమ్మల్ని నిందించడానికి బుద్ధి ఉండాలి.ఆ కుటుంబాన్నీ పరమార్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చామని తెలిపారు.మీరు ప్రజలను పొట్టన పెట్టుకుంటే మేము కడుపులో పెట్టుకొని చూసుకుంటున్నామని తెలిపారు.మీ పాలనలో బిఆర్ఎస్ నేతల వేధింపులకు ఎందరో బలయ్యారని,సూసైడ్ లేఖలు,సెల్ఫీ వీడియోలు తీసుకొని ఆత్మహత్యలు చేసుకున్నారు.సిరిసిల్లలో ఇసుక లారీలతో ప్రజలను తొక్కించి చంపించిన చరిత్ర మీదని,మంథనిలో అడ్వకేట్ దంపతులను నరికి చంపింది ఎవరని ప్రశ్నించారు.సిద్దిపేటలో ఆటో డ్రైవర్ శిలాసాగరం రమేశ్ కు డబల్ బెడ్ రూం రాకుండా మీ బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అడ్డుకుంటే సిద్దిపేట కలెక్టరేట్ వద్ద పురుగుల మందు తాగి సెల్ఫీ వీడియో తీసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు.కొత్తగూడెంలో అప్పటి ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు కొడుకు బిఆర్ఎస్ పార్టీ నేత రాఘ వేంద్ర వేధింపులు తాళలేక ఓ కుటుంబం సుసైడ్ చేసుకుంది.మెదక్ జిల్లా రామాయంపేటలో మీ నేతలు వేధిస్తున్నారని తల్లి, కొడుకు పద్మ,సంతోష్ సెల్ఫీ తీసుకుని పెట్రోల్ పోసుకుని సుసైడ్ చేసుకున్నారు.మీ మంత్రి పువ్వాడ అజయ్ బెదిరింపులతో ఖమ్మంలో సాయి గణేష్ అనే యువకుడు సూసైడ్ లెటర్ రాసి ఆత్మహత్య చేసుకున్నాడని,ఇలా ఎందరో మీ వేధింపులకు బలిఅయితే,ఆ కుటుంబాను కనీసం పరామర్శించలేదని విమర్శించారు.ముఖ్యమంత్రిని వ్యక్తిగతంగా దూషించే కేటిఆర్ కు సంస్కారం లేదు..కేటిఆర్ కు ఒళ్లంతా దూరంకారమే ఉంది.ఉద్యమ సమయంలో జనాలను రెచ్చగొట్టి చనిపోయేలా చేసి మీరు మాత్రం అధికారం అనుభవించారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలనలో ములుగులో కనీసం వేయి ఇండ్లు కట్టించి ఇవ్వలేదు.మీకు మాట్లాడే అర్హత ఉందా..?అధికారం కోసం చావులకు ప్రేరేపించిన చరిత్రమీదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హఠావో.. బంజారా బచావో

### -సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు సంజీవ్ నాయక్.



**బయ్యారం,జులై 8. ప్రజా జ్యోతి:**
కాంగ్రెస్‌ను గద్దె దించితేనే బంజారాల బతుకులు మారతాయని సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు సంజీవ్ నాయక్ అన్నారు.మంత్రివర్గంలో లంబాడాలకు స్థానం కల్పించకపోవడంపై అసంతృప్తి వ్యక్తంచేస్తూ మంగళవారం కాంగ్రెస్,రేవంత్ హఠావో.. బంజారా బచావో అనే నినాదాన్ని ఇచ్చి మాట్లాడారు.బంజారా ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీలకు ఏ మాత్రం పౌరుషం ఉన్నా వెంటనే తమ పదవులకు రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు.లంబాడాలకు మంత్రివర్గంలో స్థానం కల్పించకుండా సామాజిక న్యాయం ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. లంబాడాలను కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తున్నదని,తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.ఏకపక్షంగా బంజారాలు కాంగ్రెస్ పార్టీ కీ ఓట్లు వేస్తే ఈ ప్రభుత్వం బంజారాలకు అన్యాయం చేసిన విషయాన్ని సంజీవ్ నాయక్ గుర్తు చేశారు.గోర్ బోలి ని ఐదోవ 5 షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సంజీవ్ నాయక్ మాట్లాడుతూ లగచర్ల,పోడుకు తోడు పాద యాత్ర, సంత్ శ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ ఫిబ్రవరి 15 ప్రభుత్వ అధికార జయంతి, తండాల పంచాయితీ సేవాలాల్ సేన సంఘ గొప్ప విజయాలన్నారు.60 నియోజకవర్గాలలో ఓట్ల ద్వారా గెలుపు ఓటములు ప్రభావితం చేయగల బంజారాలకు కనీసం ఒక్క మంత్రి పదవి కూడా కపోవడం దారుణం అన్నారు.జీఓ నెంబర్ 3 స్థానంలో మారో జీఓ తెచ్చి గిరిజన ఉద్యోగస్తులకు,నిరుద్యోగులకు న్యాయం చేయాలనీ సంజీవ్ నాయక్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పెట్టుబడిదారుల కోసం కార్మిక వర్గాన్ని బలివ్వడానికే నాలుగు లేబర్ కోడ్స్..

**- తక్షణమే నాలుగు లేబర్ కోట్లను రద్దు చేయాలి**

**- జులై 9న దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం**

**- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న**

**మరిపెడ,జూలై08(ప్రజాజ్యోతి):** లేబర్ కోడ్స్ అమలుకు వ్యతిరేకంగా ఈనెల తొమ్మిదవ తారీఖున జరుగుతున్న సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా సహాయకార్యదర్శి దుండి వీరన్న కార్మిక వర్గానికి పులుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ ను తెచ్చింది 1991 తర్వాత దేశంలో అమలు జరిపిన నూతన ఆర్థిక విధానాలు ప్రవేశపెట్టబడ్డాయి 2014 సంవత్సరం తరువాత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నయా ఉదారవాద విధానాలను వేగవంతంగా అమలు చేస్తుంది, పెట్టుబడిదారులు కాంట్రాక్టర్ల ప్రయోజనాలు లాభాల కోసం కార్మిక వర్గాన్ని ఆధునిక బానిసలుగా తయారు చేసేందుకు ఈ నాలుగు లేబర్ కోడ్స్ ను తెచ్చిందని వారు అన్నారు.ఈ లేబర్ కొడ్స్ కు పార్లమెంట్లో ప్రతిపక్ష పార్టీలకు చెందిన పార్లమెంటు సభ్యులు సభను బైక్ కార్డు చేసిన సందర్భంగా బిజెపి ప్రభుత్వం ఏకపక్షంగా నిరంకుశంగా లేబర్ కోడ్స్ ను ఆమోదింప చేసుకుంది. వారన్నారు ప్రజలంతా కరోనా కష్టాలలో తల్లడిల్లుతుంటే ఆసమయంలో వారిని పట్టించుకోకుండా బిజెపి సర్కారు విద్రోవ చర్యకు పాలు పడిందని వారు అన్నారు గత మూడున్నర దశబ్దాలలో కేంద్రంలో పాలకవర్గాలు కార్మిక హక్కులపై ఏదో ఒక స్థాయిలో దాడి చేస్తూనే ఉన్నాయి అధికార పార్టీలకు పూర్తి మెజార్టీ లేకపోయినా ప్రతిపక్షంలో ఉన్న బూర్జువా పార్టీల సహకారంతో కార్మిక ప్రజావ్యతిరేక విధానాలు అమలకు ప్రయత్నించాయి పార్లమెంటులో వామపక్ష పార్టీల బలమైన ప్రతిఘటన పార్లమెంటు బయట కార్మిక వర్గ సమరశీల పోరాటాలతో వాటిని అమలు చేయడంలో పాలకులు వెనుకడుగు వేయాల్సి వచ్చింది 1991 నుండి సరళికృత విధానాలను ప్రతిఘటించేందుకు ఇప్పటివరకు దేశంలో కార్మిక వర్గం 21వ సారి సార్వత్రిక సమ్మెలతో సహా అనేక ఉద్యమాలు పోరాటాలు చేసింది ఇప్పుడు కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరించి నయా ఉదారవాద విధానాలను ప్రతిఘటిస్తూ అప్రజాస్వామికంగా తెచ్చిన నాలుగు లేబర్ కొడ్స్ రద్దుకై జులై 9న కామెర్కవర్గం దేశవ్యాప్త సారవత సమ్మె చేస్తున్నారని వారు అన్నారు.ఈ నాలుగు లేబర్ కోడ్స్ వల్ల కార్మికులకు సంఘం పెట్టుకునే హక్కు గాని సమస్యల పరిష్కారం కోసం చేయవలసిన పోరాటం ధర్నాలు గాని కనీస వేతనం స్వేచ్ఛ స్వతంత్రాలు ఉండమని పెట్టుబడిదారుల ఇష్టానుసారం కార్మికులు దోచుకుంటానికి మంచి అవకాశం కలుగుతుందని కార్మికులకు స్వేచ్ఛ స్వతంత్రాలు ఉండవని ఇట్లాంటి కోడ్స్ తక్షణమే రద్దు చేయాలని వారు అన్నారు.ఇదే కాకుండా మతోన్మాదం పేరుతో కార్మికులు ఐక్యత కాకుండా కార్మికుల మధ్యన సుచ్చు పెడుతూ వర్గ పోరాటాలను నిర్వీర్యం చేయడానికి బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని వారన్నారు.ఈ దేశవ్యాప్త సమ్మె సందర్భంగా ప్రభుత్వానికి మా డిమాండ్లు కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోనున్నాం అందులో లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి.కనీస వేతనం నెలకు 26000 లుగా నిర్ణయించాలి.అవుట్ సోర్స్ ఫిక్సడ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ అప్రెంటిసిల్ ట్రైనీలు వంటి రూపాలలో వివిధ పథకాల కింద పనిచేస్తున్న కార్మికులు ఎవరిని క్యాజువల్స్ చేయరాదు.సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి. వ్యవసాయ కూలీలతో సహా అన్ని తరగతుల కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలి.ధరల పెరుగుదలను నియంత్రించాలి ఆహారం మందులు వ్యవసాయ పనిముట్లు ఎరువులు మరియు యంత్రాల వంటి ముఖ్యమైన వస్తువులపై జిఎస్టి తొలగించాలి పెట్రోలియం ఉత్పత్తులు మరియు వంట గ్యాస్ పై సెంట్రల్ ఎక్సైజ్ పన్నును ఘనంగా తగ్గించాలి ఆహార భద్ర చట్టానికి హామీ ఇవ్వాలి ప్రజా పంపిణీ వ్యవస్థను సార్వత్రికం చేయాలి.ఉచిత విద్యకు ఉచిత ఆరోగ్యానికి నీరు మరియు అందరికీ పారిశుద్ధ్యం అందుబాటులోకి తేవాలి నూతన విద్యా విధానం ఎన్ ఈ పి 2020 ను రద్దు చేయాలి అందరికీ గృహనిర్మాణం అమలు చేయాలి ఇంకా ఇతర డిమాండ్లతో ప్రభుత్వాన్ని డిమాండ్ చేయబోతున్నామని వారన్నారు. ఈ యొక్క డిమాండ్ల సాధనకై కార్మికులంతా కులాలకు మతాలకు ప్రాంతాలకు అతీతంగా కార్మిక వర్గమంతా ఐక్యమై తమ హక్కుల కోసం పోరాడాలని ఆలా పోరాడుతున్న సిఐటియు యూనియన్ కు పూర్తి మద్దతిచ్చి రేపు జరగబోయే సమ్మెను విజయవంతం చేయాలని వారు కార్మిక వర్గానికి పిలిపించారు అందులో భాగంగా అంగన్వాడీలను ఆశలను బిల్డింగ్ కార్మికుల్ని హమాలీ కార్మికుల్ని పెట్రోల్ బంక్ కార్మికుల్ని గుమస్తాలను ఆటో కార్మికుల్ని అందరిని కలిసి రేపు జరగబోయే సమ్మెను విజయవంతం చేయాలని వారు ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు నందిపాటి వెంకన్న, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బెస్తసంపూర్ణ,ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఉపేంద్ర బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు జానీ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# పోరాటయోధుడు లింగంపల్లి బిక్షపతి

**- నేడు ఎల్లంపేటలో సంస్మరణ సభ**

**- సిపిఐ (ఎం) రాష్ట్రనేతలుజి నాగయ్య,రాములు రాక**




**మరిపెడ,జులై08(ప్రజాజ్యోతి):** భూస్వాముల పెత్తనంతో నలుగుతున్న రోజులవి,కూలి చేస్తేనే ప్రజల జీవన విధానం కొనసాగిందని,పని చేయించుకుని పైసలు ఇవ్వకుండా వెట్టి చాకిరి గురిజేస్తున్న రోజులను ఎదిరిస్తూ విట్టి చాకిరికి వ్యతిరేకంగా పీడిత ప్రజల విముక్తి కోసం అనేక పోరాటాలను నిర్వహించిన నిర్బంధాలను ఎదుర్కొని జైలు జీవితం సైతం అనుభవించిన పోరాట యోధుడు అమరజీవి కామ్రేడ్ లింగంపల్లి బిక్షపతి.జూన్29న ఆయన మృతి చెందారు జూలై 9న ఎల్లంపేటలో ఆయనకు ఘన నివాళులర్పిస్తూ సంస్మరణ సభను ఏర్పాటు చేశారు.ఈ నేపథ్యంలో ఆయన గురించి ఒక ప్రత్యేక కథనం....మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామానికి చెందిన లింగంపల్లిబిక్షపతి1942లోజన్మించారు.వీరికి భార్య కమలమ్మ కుమారుడు దయానంద్ కుమార్తె విజయలక్ష్మి లు ఉన్నారు.కుమారుడు దయానంద్ జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు గా పనిచేస్తున్నారు.బిక్షపతి 19 76 సంవత్సరంలో సిపిఎం పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరారు.గ్రామంలో పౌరాణిక నాటికలు , వీధి నాటికలు,అభ్యుదయ నాటికలను ఆయన స్వయంగా వేసి ఇతరులతోని వేయించడం తో ఎంతో మందినికళాకారులుగా కళాబృందాలుగా తయారు చేశారు. గ్రామంలో ఎట్టి చాకిరి జరిగేదని వెట్టి చాకిరి వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించారు. పొద్దస్తమానం పనిచేసిన కూలి గిట్టని రోజులవి,వ్యవసాయ కార్మికులు దుర్భరమైన జీవితాలను అనుభవిస్తున్నారు.ఆ సమయంలో కూలీలను కూడగట్టి కూలి రేట్లు పెంచారు. రైతుల గిట్టుబాటు ధరలకే ప్రభుత్వాలను నిలదీశారు.గ్రామంలో సిపిఐ(ఎం) పార్టీని నిర్మించడానికి అనేక ప్రజా పోరాటాలను నిర్మించి కీలకపాత్ర పోషించారు.ఈ క్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం,ప్రజానాట్యమండలి లో పని చేశారు. గ్రామంలో ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు పాఠశాలను అప్గ్రేడ్ చేయాలని పోరాటం చేశారు.పేరెంట్స్ కమిటీ సభ్యునిగా పనిచేస్తూ పాఠశాల అభివృద్ధికి కృషి చేశారు.భూస్వాముల కోటగా ఉన్న మరిపెడ మండలంలో అనేక కూలి భూమి పోరాటాలకు ఆయన నాంది పలికారు.కూలి భూమి పోరాటంలో భాగంగా భూస్వాముల దాడులను దౌర్జన్యాలను ఎదిరిస్తూ అనేక నిర్బంధాలను అనుభవించారు. ఆనాటి పాలకులు ఆయనను 21 అక్రమ కేసుల్లో ఇరికించారు.అజ్ఞాత జీవితాన్ని అనుభవిస్తూ రెండు నెలలు జైలు జీవితం గడిపాడు.ఎల్లంపేట గ్రామంలో సిపిఐ (ఎం) పార్టీ అభివృద్ధికి కృషి చేశారు ఎంతోమంది నాయకులను కార్యకర్తలను తయారుచేసి సిపిఐ (ఎం) పార్టీకి క్యాడర్ అందించారు.గ్రామంలో నేతాజీ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి ప్రజలు ఎదుర్కొంటున్న మూఢనమ్మకాలను విశ్వాసాలను పారదోలాడు.దానికి ప్రత్యామ్నాయంగా కమ్యూనిస్టు నాయకుల జీవితాలను చదివించి దోపిడీని ఎదిరించే విప్లవ సాహిత్యాన్ని అందుబాటులో ఉండే విధంగా గ్రంథాలయాన్ని నిర్వహించారు. యువకులను చైతన్య పరిచారు. యువత చెడు అలవాట్లకు చెడు మార్గాల ప్రయాణించ కూడదని వారికి నిరంతరం విద్య బుద్ధులు నేర్పినాడు. నీతి నిజాయితీగా ప్రజలకు సేవ చేసేవాడు.వృత్తిపరంగా ఆయుర్వేదిక డాక్టర్ అయిన ప్రజలకు జబ్బు చేస్తే వైద్యం అందించేవారు.నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు ఎర్రజెండా నీడలోపనిచేస్తూనిలిచిపోయారు.అనారోగ్యానికి గురైన ఆయన 2025 జూన్ 29న మహబూబాబాద్ హాస్పటల్ లో తుది శ్వాస విడిచారు.ఆయన మరణం సిపిఐ (ఎం) మరిపెడ మండల కమిటీకి, ఎల్లంపేట గ్రామానికి తీరని లోటుగా ఏర్పడింది. అమరజీవి కామ్రేడ్ లింగంపల్లి బిక్షపతిని స్మరించుకుంటూ జులై 9న ఎల్లంపేట గ్రామంలో సంస్మరణ సభ ఎల్లంపేట గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో జరిగే ఈ సభకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి నాగయ్య, రాష్ట్ర సీనియర్ నాయకులు జి.రాములు,జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అలవాల వీరయ్య ,జిల్లా,మండల నాయకత్వం తదితరులు పాల్గొంటారనీ ఆయనకు ఘన నివాళులర్పిస్తూ నిర్వహిస్తున్న సంస్మరణ సభను విజయవంతం చేయాలని గ్రామ శాఖ కార్యదర్శి తాడూరి వీరింకులు కోరారు.

# విద్యార్థులు బ్యాంకింగ్ సైబర్ క్రైమ్ జర్నలిజం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

**స్ఫూర్తి కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ**

**చెన్నారావుపేట జూలై8( ప్రజా జ్యోతి):** విద్యార్థులు చదువులతో పాటు బ్యాంకింగ్ మరియు సైబర్ క్రైమ్ జర్నలిజంపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని చెన్నారావుపేట స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ తెలిపారు. మంగళవారం నాడు మండలం అమీనాబాద్ మోడల్ స్కూల్ నందు ఏర్పాటుచేసిన స్ఫూర్తి అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుండాలని పదవ తరగతి మరియు ఇంటర్ తరువాత ఏఏ చదువులు చదవాలో అవగాహన కలిగి ఉండాలని అన్నారు.అనంతరం చెన్నారావుపేట సీనియర్ పాత్రికేయులు మన్నెం వీరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో జర్నలిజం అనేది నాలుగో స్తంభంగా ఉందని దానిపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలన్నారు.ఏ సబ్జెక్టు అయితే చదువుతున్నాము ఆ సబ్జెక్టు పైనే కాకుండా అన్ని సబ్జెక్టులపై పూర్తి పట్టు కలిగినప్పుడే జర్నలిజంలో రాణించడం జరుగుతుందని ప్రజాస్వామ్యంలో పౌరునికి ఉండే హక్కులు విధుల గురించి ఆయన తెలపడం జరిగింది.అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ చిట్టా జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలంటే



చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించినప్పుడే ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో నెగ్గుకు రాగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ దుంపేటి రాజు పిజిటి జువాలజీ ఉపాధ్యాయుడు సిహెచ్ రవి మోడల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూలై 8 (ప్రజా జ్యోతి):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కటకం అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల మన్ననలు పొందిన నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని పేద ప్రజల కోసం ఆరోగ్య శ్రీ పథకం, ఫీజు రియంబర్స్‌మెంట్ లాంటి పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్, ఫ్యాక్స్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ బన్సోడ రాణి బాయి,మాజీ ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, సీనియర్ నాయకులు వామన్ రావు,ఎరవెల్లి విలాస్ రావు, దేవస్థానం డైరెక్టర్ పద్మ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీత్లా భవాని పండుగ వేడుకలు



**మరిపెడ,జూలై08(ప్రజాజ్యోతి):**
గిరిజనులు ప్రతి ఏట పెద్దపుశాల కార్తిలో నిర్వహించుకునే సీత్లా భవాని పండుగను మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లూనావత్ తండా,మూలమర్రి తండ తదితర తండాల్లో మంగళవారం భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు.ప్రజలు, పశువులు ఆరోగ్యంగా ఉండాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని,వర్షాలు సమృద్ధిగా కురవాలని,గిరిజన మహిళలు,యువతులు సీత్లా భవాని కి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం ఆటలను బలిచి మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో లూనావత్ వెంకన్న,భూక్య వెంకన్న, గిరిజన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నల్లు సుధాకర్ రెడ్డిని సన్మానించిన సిపిఐ నాయకులు



**మరిపెడ,జూలై08(ప్రజాజ్యోతి):**
సిపిఐ మహబూబాబాద్ జిల్లా మూడవ మహాసభలు ఇటీవల కురవి మండల కేంద్ర%శీ%లో జరగగా మహాసభ ఏకగ్రీవంగా మూడవ సారి జిల్లా సహాయ కార్యదర్శిగా నల్లు సుధాకర్ రెడ్డిని ఎన్ను కోవడం పట్ల మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, సహాయ కార్యదర్శి అబ్దుల్ రసీద్ ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీనీ మరింత బలోపేతం చేస్తూ,నాయకత్వం తన పట్ల ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా,ప్రజా సమస్యలు పరిష్కరించడానికి,నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి ఎజెండాగా ప్రజా ఉద్యమాలను నిర్మిస్తానని అన్నారు.

## యూరియా అవసరం మేరకు మాత్రమే వాడాలి:వ్యవసాయాధికారి రామారావు

**గార్ల,జూలై 8(ప్రజా జ్యోతి):**
ఈ రోజు గార్ల మండల కేంద్రం లో సొసైటీ కార్యాలయం లో వ్యవసాయ అధికారి కావటి రామారావు ఆధ్వర్యం లో రైతులకు నానో యూరియా గురించి అవగాహన కల్పించారు. వ్యవసాయాధికారి రామారావు మాట్లాడుతూ నానో యూరియా అనేది ద్రవ రూపం లో గల నత్రజని ఎరువు అని దీన్ని వాడటం వలన రైతులకు అనేక ప్రయోజనాలు కలుగుతాయని దీని కణాలు చిన్న పరిమాణం లో ఉండటం వలన పంటకు త్వరగా అందుతుందని అది శాఖీయ పెరుగుదలకు దోహదం చేస్తుందని కిరణ జన్య సంయోగక్రియ పెరగడం తో అధిక దిగుబడి వస్తుందని పర్యావరణముకు అనుకూలమైనదని నేల ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుందని గ్రీన్ హౌస్ వాయువుగా వాతావరణం లో కోల్పోయే నత్రజని శాతాన్ని తగ్గిస్తుంది, ధాన్యపు పంటలు పప్పు ధాన్యాలు నూనె గింజలు కూరగాయలకు అధిక ప్రయోజనం ఉంటుంది అని అన్నారు. సూక్ష్మ పోషకాల సామర్థ్యం పెంచుతుంది. అనుకూల వాతావరణ పరిస్థితి లో సాధారణ యూరియా కంటే 90 శాతం ఎక్కువగా పనిచేస్తుంది. ఎలాంటి విషపూరీతం కాదని యూరియా అధికంగా వాడటం వలన చీడ పీడల ఉధృతి అధికంగా ఉంటుందని యూరియా బదులుగా



నానో యూరియా ను వాడాలని అన్ని పంటలలో వాడవచ్చునని వరి లో నాటు వేసిన 20-25 రోజులలో మరియు 45-50రోజులలో ఒకసారి అర లీటర్ వాడాలని దీని వలన వ్యవసాయ ఉత్పత్తుల ఉత్పదకత మరియు నాణ్యత మెరుగు పడుతుందని సూచించడమైనది... రైతులు పంటల సాంకేతిక సలహాలు సూచనల కొరకు వ్యవసాయ అధికారులను సంప్రదించాలని విచక్షణ రహితం గా రసాయన ఎరువులు వినియోగించకుండా సేంద్రియ ఎరువులను వాడాలని సూచనలు చేయడం జరిగింది.

## ఘనంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి జన్మదిన వేడుకలు

**ముఖ్యఅతిథిగా విచ్చేసిన గుడి వంశీధర్ రెడ్డి**

**లింగాల గణపురం, జూన్, 8 (ప్రజాజ్యోతి):-**
మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొల్లూరి శివకుమార్ ఆధ్వర్యంలో స్టేషన్ గన్ పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి జన్మదిన వేడుకలు ముఖ్యఅతిథిగా విచ్చేసిన లింగాల గణపురం మండల మాజి జెడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు గుడి వంశీధర్ రెడ్డి కేక్ కట్ చేసి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లంపల్లి నాగేందర్, దూసరి గణపతి, బిట్ల బాబు, బుషిగంపల



ఆంజనేయులు, ప్రవీణ్, యూత్ నాయకులు సంపత్, అబ్బాస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం వహించవద్దు

**పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**



**దామెర, జులై 08 (ప్రజాజ్యోతి)::**
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు. మంగళవారం హనుమకొండ జిల్లా దామెర మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామాల వారిగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై అధికారులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలనే లక్ష్యంతోకాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే మంజూరు అయిన ప్రతి ఒక్కరు ఇంటి నిర్మాణ పనులు చేపట్టి త్వరగా పూర్తిచేసెలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వారం రోజుల్లోగా ప్రారంభించకుంటే వారి మంజూరు ని రద్దు చేసి, అర్హత కలిగిన వారికి ఇస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై నిర్లక్ష్యం వహించవద్దని, ప్రభుత్వ నిబంధనల మేరకు ఇండ్లు నిర్మించుకొని ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు గృహప్రవేశం చేసి కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవించేలా ప్రోత్సహించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పూర్తిచేయాలి..

## పరకాల ఎమ్మెల్యే రేవూరి





**పరకాల, జూలై 08, (ప్రజా జ్యోతి):** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. మంగళవారం నడికూడ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలను నాటారు. అనంతరం గ్రామాల వారిగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై అధికారులు, ఇందిరమ్మ కమిటీ కలిసి సమీక్షించారు. ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి పేదవారికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను దశలవారీగా మంజూరు చేస్తామని అన్నారు. మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసుకుంటే అదనంగా ఆ గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న వారికి దశలవారీగా బిల్లులను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇస్తుందన్నారు. ప్రభుత్వం సూచించిన నిబంధన మేరకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదింటి వాడి సొంతకాల నెరవేరుతుందని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు.

# మానవత్వం చాటిన పూర్ణ చారి



**పరకాల, జూలై 08, (ప్రజాజ్యోతి):** మానవత్వం పూర్ణాచారి సొంతమని మరోమారు నిరూపించిన పరకాల పట్టణ 9 వ వార్డు మాజీ కౌన్సిలర్ పూర్ణ చారి. శాయంపేట మండలం నేరేడుపల్లి గ్రామంలో నిరుపేద పద్మశాలి కుటుంబానికి చెందిన స్వర్గం రాజు మృతి చెందగా అతడికి ఇద్దరు చిన్నపిల్లలు, అతడి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేదనే విషయం తెలుసుకొని మంగళవారం మాజీ కౌన్సిలర్ పూర్ణ చారి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు, ఆర్థిక సహాయం చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. పూర్ణ చారి మనవత్వని నేరేడుపల్లి గ్రామస్తులు అభినందించారు.

# వైయస్సార్ సేవలు మరువలేనివి : కొయ్యడ శ్రీనివాస్



**పరకాల, జూలై 08, (ప్రజా జ్యోతి):** పరకాల పట్టణంలో దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జయంతి సందర్భంగా పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారికి నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి బడుగు బలహీన వర్గాలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రైతులకు విద్యార్థి యువకులకు ఎంతోమందికి ఆరోగ్యశ్రీ నుంచి వారికి ఆయుష్షును పెంచిన మహా నాయకుడు వైయస్సార్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సుమన్వయ కమిటీ సభ్యులు చిన్నాల గోనాథ్, ఒంటేరు రామ్మూర్తి, మడికొండ సంపత్, చందుపట్ల రాఘవరెడ్డి, మెరుగు శ్రీశైలం, మడికొండ శీను, ఎండి జాఫర్, గొట్టె రమేష్, బొచ్చు భాస్కర్, బొచ్చు శ్రీధర్, ఎండి షఫీ, మడికొండ లలిత, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు

# చరమగీతం పాడతారు

### 53 డివిజన్ కార్పొరేటర్ సోద కిరణ్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూలై 08,(ప్రజా జ్యోతి):** హనుమకొండ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో 53 డివిజన్ కార్పొరేటర్ సోద కిరణ్ కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డారు. ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో చైర్మెన్ గా ఆయా డివిజన్ కార్పొరేటర్లు భాధ్యత నిర్వహిస్తారని చెప్పిన ఎమ్మెల్యే కార్పొరేటర్లకు సంబంధం లేకుండా ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 53వ డివిజన్ కార్పొరేటర్ సోద కిరణ్ ఆధ్వర్యంలో 14 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరిగాయని, ప్రస్తుత ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మున్సిపాలిటీ నిధులను కూడా తన ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తు శంకుస్థాపనలు మొదలుపెట్టిన రోడ్లకు ఇప్పటివరకు దిక్కు దిశ లేకుండా పోయింది. ఇటువంటి దరిద్రపు కాంగ్రెస్ పాలనను ప్రజలు త్వరలోనే చరమగీతం పాడుతారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు నెలల్లోనే కాలేజీ కళాక్షేత్రం మొత్తం మేమే పూర్తి చేస్తామని ప్రగల్బాలు పలికిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, 53వ డివిజన్ లో రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి సుమారు నెలరోజులు దాటిన ఇప్పటివరకు మొదలు పెట్టకపోవడం వాళ్ళ పనితనానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్‌కు నివాళి అర్పించిన ఎమ్మెల్యే నాయిని..



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూలై 08,(ప్రజా జ్యోతి):** ఉమ్మడి రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా మంగళవారం రోజు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హనుమకొండ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాజశేఖర్ రెడ్డి ఎన్నో సంస్కరణలు పేద ప్రజల కోసం ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్, రుణమాఫీ, రైతులకు ఉచిత విద్యుత్తు వంటి పథకాలను అమలు చేశారని గుర్తు చేసుకున్నారు. నేటి తరం నాయకులకు వైఎస్ రాజశేఖర రెడ్డి పాలన రోల్ మోడల్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్



**పరకాల, జూలై 08, (ప్రజా జ్యోతి):** ఎస్ఎఫ్ఐ పరకాల మండల కమిటీ ఆధ్వర్యంలో పరకాల మండలంలో ఉన్నటువంటి హైబోత్ పల్లె, వెంకటాపూర్ మల్లక్కపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఎస్ ఎఫ్ ఐ నాయకులు కలిసి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా తల్లిదండ్రులకు చెప్పి తీసుకురావాల న్నారు. బడి బాట కార్యక్రమాన్ని కొనసాగించాలని, ప్రభుత్వ స్కూల్లో చదివితే భవిష్యత్తులో ఏ విధంగా ఉంటుందో విద్యార్థుల తల్లిదండ్రులకు చెప్పి ప్రభుత్వ పాఠశాలను రక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మణికొండ ప్రశాంత్, పట్టణ కార్యదర్శి కోగిల సాయి తేజ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి కార్మిక సంఘాల సమ్మెకు జర్నలిస్ట్ ఫెడరేషన్ సంఘీభావం

### టీడబ్ల్యూజేఎఫ్ పరకాల నియోజకవర్గ కన్వీనర్ కోగిల చంద్రమౌళి



**పరకాల, జూలై 08, (ప్రజా జ్యోతి):** దేశవ్యాప్తంగా జూలై 9న కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె పిలుపునకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్)పరకాల నియోజకవర్గ కమిటీ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు నియోజకవర్గ కన్వీనర్ కోగిల చంద్రమౌళి తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, వేతన చెల్లింపుల చట్టాలతో పాటు 44 చట్టాలను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కార్మిక సంఘాలు చేస్తున్న ఆందోళనకు మద్దతు ఇస్తున్నట్లు తెలియజేశారు. సమ్మెలో జర్నలిస్టులంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పరకాల నియోజకవర్గంలోని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యులంతా జూలై 9న బుధవారం కేంద్ర కార్మిక సంఘాలతో పాటు జరిగే ఆందోళనలో పాల్గొనాలని విజ్ఞప్తి చేసారు. కేంద్ర కార్మిక సంఘాలు నిర్వహించే ధర్నాలు, ప్రదర్శనలు ఇతర ఆందోళన కార్యక్రమాల్లో భాగస్వాములం కావడం ద్వారా కార్మికుల ఐక్యతను ప్రదర్శించాలన్నారు. జర్నలిస్టులకున్న వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, వేతన చెల్లింపు చట్టాల పునరుద్ధరణతో జర్నలిస్టు వృత్తి ప్రమాణాలను కాపాడుకు నేందుకు అందరూ ఐక్యంగా నిరసన చెప్పాలని టీడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ కన్వీనర్ చంద్రమౌళి ప్రకటన విడుదల చేశారు.